WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం 06 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 219
పేజీలు: 08 | వెల: రూ.2:00



## 24 గంటల్లో సుంకాలు పెంచుతా..

రష్యా నుంచి చమురు కొనుగోలుపై ఆగ్రహం
భారత్‌కు మరోసారి ట్రంప్ వార్నింగ్
సెమీకండక్టర్లు, చిప్‌లపైనా సుంకాలు!

న్యూఢిల్లీ,ఆగస్ట్5(సాక్ష్యం): భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా, భారత్‌పై విధిస్తున్న సుంకాలను వచ్చే 24 గంటల్లో మరింత

మిగతా 2 లో..



## రాహుల్ వ్యాఖ్యలు సమర్థనీయమే

ఇండియా కూటమి పార్టీల మద్దతు

న్యూఢిల్లీ,ఆగస్ట్5(సాక్ష్యం): భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు సోమవారం మందలించింది. అయితే రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని,


మిగతా 2 లో..

ఉత్తరాఖండ్ ఉత్తర్‌కాశీ జిల్లా ధరాలీ గ్రామంలో ఘోర విషాదం చోటుచేసుకుంది.. క్లౌడ్ బరస్ట్‌తో మెరుపు వరదలు గ్రామాన్ని ముంచేత్తాయి.. ఖీర్ గంగా నది భారీ ఎత్తున ఉప్పొంగింది.. దీంతో చాలా మంది వరద ప్రవాహంలో కొట్టుకుపోయారు.. పదుల సంఖ్యలో గృహాలు వరద బురద మేట కింద కూరుకుపోయారు. చాలా మంది గల్లంతయ్యాయరని.. శిథిలాల్లో మరికొందరు చిక్కుకున్నారని.. అధికారులు పేర్కొంటున్నారు. వెంటనే ఘటనాస్థలానికి సహాయ బృందాలను తరలించారు. ఇప్పటి వరకు 60 మందికిపైగా గల్లంతు అయ్యారని.. పేర్కొంటున్నారు. వీరిలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారో తెలియలేదు. ఉత్తరకాశిలోని హర్సిల్ ప్రాంతంలోని ఖీర్ గఢ్ నీటి మట్టం పెరగడం వల్ల, ధరాలిలో అపారనష్టం వాటిల్లిందని.. దీంతో పోలీసులు, ఎస్‌డిఆర్‌ఎఫ్, సైన్యం, ఇతర విపత్తు ప్రతిస్పందన బృందాలు సంఘటన స్థలంలో సహాయ కార్యకలాపాలలో నిమగ్నమయ్యాయని.. ఉత్తరకాశి పోలీసులు తెలిపారు.

# జలప్రళయం

## ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

- ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద
- జలప్రవాహానికి నలుగురు మృతి
- 60 మందికి పైగా గల్లంతు..
- రంగంలోకి సహాయక బృందాలు
- సీఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని ఆరా



డెహ్రాడూన్,ఆగస్టు 5(సాక్ష్యం): ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఇక్కడి ధరాలీ గ్రామంపై జలప్రవాహం



విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. దాదాపు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, 20-25 హోటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటు-న్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన ఖీర్‌గఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించి నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్డీఆర్‌ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎన్డీఆర్‌ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు- సమాచారం.

ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు- వెల్లడించారు. ఉత్తరకాశీ ప్రాంతంలోని ధరాలీలో కుండపోత వర్షాల వల్ల భారీ నష్టం జరిగిందనే వార్త చాలా

మిగతా 2 లో..

తెలంగాణకు కాళేశ్వరం గుండెకాయ వంటిదని హరీశ్ అన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ కు కూడా తెలుసని వ్యాఖ్యానించారు. మల్లన్నసాగర్ నుంచి మూసీలోకి నీళ్లు పోయడానికి రూ. 6 వేల కోట్లకు టెండర్లను ఫైనల్ చేశారని... మల్లన్నసాగర్ కాళేశ్వరంలో భాగమేనని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ కోసం కాళేశ్వరం, మల్లన్నసాగర్ లాంటి ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారని చెప్పారు.

# నివేదిక ఏకపక్షం

## తెలంగాణకు కాళేశ్వరం గుండెకాయ

- కేసీఆర్‌ను ఇబ్బందిపెట్టే లక్ష్యంతో విచారణ
- అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతాం
- తుమ్మడిహట్టి వద్ద నీళ్లులేవని కేంద్రమే చెప్పింది
- తెలంగాణ భవన్‌లో హరీష్ రావు ప్రజెంటేషన్
- ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టిపారేసిన హరీష్‌రావు



హైదరాబాద్,ఆగస్టు5 (సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధనంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన

మిగతా 2 లో..

### మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

న్యూఢిల్లీ,ఆగస్టు 5(సాక్ష్యం): ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు

మిగతా 2 లో..

## బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఆందోళన

- నేడు జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా
- గురువారం రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం సమర్పణ
- మంత్రి వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్టు 5(సాక్ష్యం): పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మంగళవారం ఆందోళన చేపట్టారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే లోక్‌సభలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానాలు ఇచ్చారు. మరోవైపు.. కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి భారీగా చేరుకుంటున్నారు. ఇప్పటికే ఢిల్లీకి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ కీలక నేతలు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపారని డిమాండ్ చేశారు. ఇప్పటికే ముసాయిదాని రాష్ట్రపతికి పంపించామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలని మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు.


మిగతా 3 లో..

# స్థానికత ఎలా కోల్పోతారు?

- రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?
- ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్ గవాయ్
- తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ
- తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం


న్యూఢిల్లీ,ఆగస్టు5 (సాక్ష్యం): తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసంది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని

మిగతా 2 లో..



## రాజ్యసభలో సిఐఎస్‌ఎఫ్ సిబ్బంది రాక

- అధికార పార్టీ తీరుపై మండిపడ్డ సభ్యులు
- గందరగోళం మధ్య తొలుత వాయిదా
- అమిత్ షా కనుసన్నల్లో నడుస్తోందన్న ఖర్గే



న్యూఢిల్లీ,ఆగస్టు 5(సాక్ష్యం): రాజ్యసభ జరుగుతున్న తీరుపై విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం అమిత్ షా కనుసన్నల్లో సభను నడుపుతున్నారని మండిపడ్డారు. మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై

మిగతా 3 లో..

# ఈవిఎంలపై విశ్వసనీయత పోయింది

- బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి
- బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో దీనిని ప్రారంభించండి
- కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీలో బీఆర్ఎస్ డిమాండ్




న్యూఢిల్లీ,ఆగస్ట్5(సాక్ష్యం): భారతదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు . బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్‌ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో

మిగతా 3 లో..

### కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి



న్యూఢిల్లీ,ఆగస్టు5 (సాక్ష్యం): జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మృతి చెందినట్లు- సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల ఆయన నివాసాల్లో సోదాలు జరిపి, సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అస్వస్థతకు గురైన సత్యపాల్ మాలిక్ ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది.

మిగతా 2 లో..

# సర్వీస్ రోడ్లను నిర్మించండి

- ఆరు లైన్ల రహదారిగా విజయవాడ హైవేను మార్చండి
- కేంద్రమంత్రి గడ్కరిని కలిసి కోరిన మంత్రి
- తమ్ముడికి మంత్రిపదవి ఇప్పించే స్థాయికాదన్న కోమటిరెడ్డి



న్యూఢిల్లీ,ఆగస్ట్5(సాక్ష్యం): మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు- సర్వీస్ రోడ్లను నిర్మించాలని కేంద్ర గడ్కరీని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికోరారు. కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశమయ్యారు. వచ్చే వారం ప్రధాన మంత్రితో సమావేశం అవనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై

మిగతా 3 లో..

## ఆగస్టు నెలలో పెరగనున్న యూరియా వినయోగం

మరో 3లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం

తక్షణం విడుదల చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ



హైదరాబాద్,ఆగస్ట్5(సాక్ష్యం): రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ నెలలో ధాన్యం,

మిగతా 2 లో..

# సంపాదకీయం

## కన్నడనాట అత్యాచార కాండ !

ధర్మస్థలి....ప్రజ్వల్ రేవణ్ణ ఈ రెండు పేర్లు దేశానికి ఇప్పుడు బాగా తెలిసి పోయాయి. ముఖ్యంగా కర్నాటక ప్రజల నోళ్లల్లో నిత్యం నానుతున్న పేర్లుగా చెప్పుకోవాలి. రెండూ ఒకే తరహా కేసులుగా చూడొచ్చు. ధ్మస్థలిలో అమ్మాయిలపై అత్యాచారం చేసి చంపేస్తున్నారని, అదృశ్యం అయిన కేసుల్లో ఇప్పటికీ ఆచూకీ దక్కలేదని గుర్తించారు. అనేకమంది అమ్మాయిల మరణాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి. ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారు. వాటిపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో నాటి బిజెపి ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా సీరియస్‌గా లేవు. అందుకే ప్రజల్లో ఉన్న సీరియస్ నెస్ ఇక్కడ కానరావడం లేదు. అందుకే దర్యాప్తు నత్తనడకన సాగిస్తున్నారు. సిట్‌ను వేసినా పెద్దగా ఉపయోగం లేదన్న చర్చ కూడా మొదలయ్యింది. ధర్మస్థలి వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయని, మాఫియా ఉందని అంటున్నారు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండడంతోనే అసలు నిజాలు బయటకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ఈ కుంభస్థలం ఎప్పుడో బద్దలు కాక తప్పదు. మాజీ సానిటేషన్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో కొంత కదలిక వచ్చినా, పాలకుల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లోపించినా దర్యాప్తు ముందుకు సాగదు. ఇకపోతే ప్రజ్వల్ రేవణ్ణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఓ మాజీ ప్రధాని దేవగౌడ కుమారుడిగా, ఎంపిగా సాగించినా అత్యాచారకాండ అంతాఇంతా కాదు. దీనిపై చర్చించడం కూడా అవసరం. ఇలాంటి దగుల్బాజీల పాపం పండి జైలు శిక్ష పడింది. లేకపోతే మరింతగా విర్రవీగేవారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రంగా కూడా నేతలు స్పందించలేదు. ప్రజల్వల్ తీర్పును స్వాగతించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచి కాని, బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మద్దతిచ్చినట్లుగా భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే కేసు వివరాల్లోకి వెళితే..ప్రజ్వల్ రేవణ్ణ నిజంగానే ఓ దుర్మార్గుడు. ఎందరో మహిళల మానాలను దోచుకున్న దుండగుడు. అతనికి జీవితఖైదు విధించడం సరైనదే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరాలి. ఇకపోతే రేవణ్ణ కేసులు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను కట్టుబానిసలుగా, వారిని సెక్స్ వర్కర్లుగా చూస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపిందనే చెప్పాలి. ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. మిగతా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలికేసు నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊచలు లెక్కిస్తున్నాడు. కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పేలా ఉన్నాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ–ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోల ను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించి,తప్పించుకోచూశాడు. అయితే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం అభినందించాల్సిందే. ఇవన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కనబర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది. ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. ఆయన తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమార స్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్‌ఎ. ఇంతమంది రాజకీయ కుటుంబంలో ఉన్న ప్రజల్వల్ తనకు తిరుగులేదని భావించాడు. అత్యాచార బాధితురాలిని అపహరించిన ప్రజ్వల్ తల్లి భవానీపైనా కేసు , ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై కూడా లైంగిక వేధింపుల ఆరోపణల కేసు నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. అయితే పాపం పండింది. ప్రజ్వలు ఎంతగా మొత్తుకున్నా సాక్ష్యాలు బలంగా ఉన్నాయి. అత్యాచారాలు చేసి పైశాచికానందం పొంది, వాటిని సెల్ ఫోన్లలో వీడియోలు తీసి మురిసి పోయిన ప్రజ్వల్ లాంటి వారికి జీవిత ఖైదు సరిపోదు. అలాగే ధర్మస్థలిపైనా నిజాయితీగా విచారణ జరగాలి. అప్పుడే ప్రజల్లో భరోసా వస్తుంది. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దని చాటుకోవడానికి ఇదో మంచి అవకాశం. రాజ్యాంగం పుస్తకాన్నిపట్టుకు తిరుగుతున్న రాహుల్ ఈ విషయంలో తమ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ధర్మస్థలి విషయంలోనూ నిగ్గు తేలేలా చేస్తే మంచిది.

# జలప్రళయం

మొదటిపేజీ తరువాయి..

బాధాకరమన్నారు. ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో నిమగ్నమై పనిచేస్తున్నాయని తెలిపారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలిస్తున్నట్లు– తెలిపారు. బాధిత ప్రజలకు సాధ్యమైనంతగా అన్ని విధాలా సహాయం అందిస్తామన్నారు. అందరూ సురక్షితంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు– తెలిపారు. మరోవైపు.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సీఎం ధామికి ఫోన్ చేసి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ధరాలీ ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రధాని మోదీ సంఘీభావం ప్రకటించారు. ముఖ్యమంత్రి పుష్కర్ ధామితో మాట్లాడి వివరాలు ఆరా తీసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సహాయ బృందాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలీగ్రామం మెరుపు వరదలకు పూర్తిగా కొట్టుకు



పోయింది. సముద్రం మీద పడిందా అన్న స్థాయిలో మేఘం వర్షించింది. దీంతో నీరు, అక్కడున్న మట్టి కలిసి భారీ ఎత్తున బురద వరద ధరాలిని కప్పేసింది. దీంతో ఇప్పుడు ఆ ప్రదేశం మరు భూమిని తలపిస్తోంది. చార్‌ధామ్ యాత్రికులు ఎక్కువగా ఈ గ్రామాన్ని సందర్శిస్తుంటారు. యాపిల్స్‌కు ప్రసిద్ధిగాంచిన ఉత్తరాఖండ్‌లోని హర్సిల్ లోయ ఇక్కడకు కేవలం 6 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఇది ఉత్తరాఖండ్‌లో మారుమూల ఉన్న అత్యంత రమ్యమైన ప్రదేశాల్లో ఒకటి. దీని సమీపం నుంచే భాగీరథి నది ప్రవహిస్తోంది. రిషికేశ్ నుంచి బయల్దేరి చంబా, ఉత్తరకాశీ, హర్సిల్ మీదుగా ఇక్కడికి వెళ్లవచ్చు. సముద్రమట్టానికి దాదాపు 2,680 మీటర్ల ఎత్తున ఈ ప్రదేశం ఉంది. ఇక్కడి నుంచి గంగోత్రి ధామ్ కేవలం 20 కిలోమీటర్ల దూరం. గ్రామం మధ్య నుంచి జాతీయ రహదారి వెళుతుంది. చార్‌ధామ్ సహా ఇతర తీర్థయాత్రల సీజన్‌లో ధరాలీ గ్రామానికి సందర్శకులు భారీ సంఖ్యలో వస్తుంటారు. ఇక్కడ పెద్ద సంఖ్యలో లాడ్జిలు, అతిథి గృహాలున్నాయి. తక్కువ ధరలకే వసతి లభిస్తుండటంతో.. యాత్రికులు వీటి వైపు మొగ్గుచూపుతారు. ఇక్కడి నుంచి 32 కిలోమీటర్ల దూరంలో నీలాంగ్ లోయ ఉంది. భారత్–టిబెట్ మధ్య వ్యాపారం జరిగే పాత మార్గం ఇక్కడి నుంచి వెళుతుంది. ఇక్కడ రాత్రిళ్లు బస చేయడానికి అనుమతి లేదు. ఈ ప్రదేశాలను వీక్షించాలన్నా అటవీశాఖ అనుమతి ఉండాలి. ఇక ధరాలీ సమీపంలోని హార్సిల్ లోయలో భారీ విస్తీర్ణంలో యాపిల్ తోటలున్నాయి. చార్‌ధామ్ యాత్రికులు గంగోత్రికి వెళ్లే సమయంలో ఇక్కడ ఉండేందుకు ఇష్టపడతారు. కేదార్ తాల్ ప్రదేశానికి టెక్కింగ్‌కు వెళ్లేవారికి ఈ ప్రాంతం బేస్‌క్యాంప్‌గా ఉంటుంది. ధరాలీ గ్రామం సమీపంలోని ఖీర్‌గఢ్ నదీ పరివాహక ప్రదేశంలో భారీ వర్షం కారణంగా నీరు నిలిచింది. ఇది ఒక్కసారిగా ధరాలీ మార్కెట్ ప్రదేశంపై విరుచుకుపడింది. ఆగస్టు 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా చోటు–చేసుకున్న మెరుపు వరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టు–కుపోయాయి. అతి తక్కువ సమయంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం నమోదు కావడాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ముఖ్యంగా గంటలోపు 20 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో 10 సెంటీ–మీటర్లకు పైగా వర్షం కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటు–ంటారు. ఇక 5 సెంటీ–మీటర్ల కంటే తక్కువ ఉంటే వాటిని మినీ క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటాం. ఇటు–వంటి వర్షాలు సాధారణంగా పర్వతాలు, కొండ ప్రదేశాల్లో కురుస్తుంటాయి. ముఖ్యంగా హిమాలయాల్లో తరచూ వీటిని చూడొచ్చు. భారీ ప్రాణ, ఆస్తి నష్టాలకు దారితీసే ఈ క్లౌడ్‌బరస్ట్‌లు గతంలోనూ చోటు చేసుకొన్నాయి.

# నివేదిక ఏకపక్షం



మొదటిపేజీ తరువాయి..

రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. ఆ నిర్ణయాన్ని మార్చి మెడిగడ్డకు తీసుకెళ్లిన విషయాన్ని సీడబ్ల్యూసీ కూడా ఆమోదించింది. కాళేశ్వరం డిపిఆర్‌లో అన్నీ క్లియర్‌గా చెప్పాం. నీళ్లు లేక మార్పులు చేయాల్సి వస్తుందని బహిరంగంగానే ప్రకటించాం. కేబినెట్ నిర్ణయం ప్రకారమే ఇది జరిగింది. 2016 జూన్ 3న కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తి వివరణ ఇస్తామని హరీష్ సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి. ఆధారాలతోనే చర్చిస్తాం. ఇవాళ కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. తెలిస్తే ఇంకా ఆధారాలు సేకరించేవాళ్లం అని వ్యాఖ్యానించారు. ఈ నివేదికలు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే, రాజకీయ కక్షలు తీర్చుకోవడానికేనని హరీష్ తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యాలయాల్లో కార్యకర్తలు చూసేలా ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు– చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. మహారాష్ట్రతో చారిత్రక ఒప్పందం చేసుకుని కాళేశ్వరం నిర్మించాం. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించిందా..?. ధవళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కాటన్ మీద కూడా ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం కమిషన్ వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్‌ను కూడా భవిష్యత్ తరాలు దేవుడిగా కొలుస్తాయి. కాళేశ్వరం కమిషన్ పేరుతో వండి వార్చిన నివేదికను బయట పెట్టారు. మొత్తం నివేదికను బయటపెట్టలేదు. వాస్తవాలు బయటపెట్టాలన్నదే మా ఉద్దేశం. సీఎం రేవంత్‌రెడ్డి పాలన గాలికి వదిలేసి రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. డబ్బులు దండుకునేందుకు కమిషన్లు, ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు కోసం రాజకీయ కమిషన్లు. రాష్ట్ర మంతా కమిషన్లమయం చేశారు. కాంగ్రెస్, భాజపా కలిసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు మూడు సార్లు దెబ్బతిన్నా అక్కడకు ఎన్డీఏఎస్‌ఏ వెళ్లలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటపెట్టారు. కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు అని మొదట అన్నారు..ఆ తర్వాత రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. పూర్తి నివేదిక బయటపెట్టి అసెంబ్లీలో చర్చ పెడితే... చీల్చి చెండాడుతాం. నచ్చిన పేరాలు లీకులు... నచ్చని నాయకుల్ని బాధ్యులు చేసినట్లు– ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది, నివేదిక నిజమైతే కేంద్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని తప్పుపట్టినట్లే. ఒక వైపే చూసి, ఒక వైపే విని, ఒక వైపే నిల్చుని ఇచ్చిన నివేదికలా కనిపిస్తోంది. నివేదిక ఒక ట్రాష్.. ఆధారాలు లేని ఆరోపణలు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చే నివేదికలు న్యాయస్థానాలు, ప్రజా క్షేత్రంలో నిలబడవు. రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు.

తుమ్మిడి హట్టిని కాంగ్రెస్ ఏ ప్రాతిపదికన చేపట్టిందని ప్రశ్నించారు.

తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్లకు ఒప్పందం చేసుకొని ఉంటే రాజీనామా చేస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేసీఆర్ సవాల్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ఒక్క ఎకరాకు అయినా నీళ్లు ఇచ్చారా? రెండేళ్లలో దిల్లీకి కమిషన్లు మోశారు.. ప్రతిపక్షాలపై కేసులు, కమిషన్లు తప్ప ఏమీ చేయలేదు. వచ్చే మూడేళ్లు కూడా ఈ ప్రభుత్వం చేసేది ఇదే. కాళేశ్వరంను పడావు పెట్టి బనకచర్లకు నీరు పోవాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన. ముమ్మాటికీ తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు...ఈ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. కాళేశ్వరం కూలిందని ఓ వైపు అంటారు..మరోవైపు మూసీకి గోదావరి జలాలు తీసుకొస్తామని ఎలా చెబుతారని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## 24 గంటల్లో సుంకాలు పెంచుతా..

మొదటిపేజీ తరువాయి..

పెంచబోతున్నట్లు ఆయన మంగళవారం నాడు ప్రకటించారు. ఇప్పటికే ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ రేటును మరింత పెంచుతానని స్పష్టం చేయడం ఇరు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను పెంచేలా ఉంది. సీఎన్‌బీసీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్‌లో అత్యధిక సుంకాలు ఉన్నాయి. మేము భారత్‌తో చాలా తక్కువ వ్యాపారం చేస్తాం. ముందు 25 శాతానికి అంగీకరించాం, కానీ రాబోయే 24 గంటల్లో దాన్ని గణనీయంగా పెంచాలని నేను భావిస్తున్నాను" అని ట్రంప్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. రష్యా యుద్ధానికి భారత్ తన చమురు కొనుగోళ్ల ద్వారా ఆర్థికంగా సహకరిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో ట్రంప్ మరో సంచలన ప్రకటన కూడా చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఔషధాలపై (ఫార్మాస్యూటికల్స్) భారీగా సుంకాలు విధించనున్నట్లు మంగళవారం వెల్లడించారు. అమెరికాలో ఔషధాల తయారీని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సీఎన్‌బీసీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఈ సుంకాలు క్రమంగా 250 శాతం వరకు చేరవచ్చని స్పష్టం చేశారు. మొదట తక్కువ శాతంతో సుంకాలు ప్రారంభమవుతాయని, ఏడాది నుంచి 18 నెలల వ్యవధిలో వీటిని 150 శాతం, ఆ తర్వాత 250 శాతానికి పెంచుతామని ట్రంప్ వివరించారు. "మా దేశంలోనే ఫార్మాస్యూటికల్స్ తయారు కావాలని మేము కోరుకుంటున్నాం" అని ఆయన అన్నారు. అంతేకాకుండా, రాబోయే వారం రోజుల్లో విదేశీ సెమీకండక్టర్లు, చిప్‌లపై కూడా సుంకాలు విధిస్తామని తెలిపారు.

## రాహుల్ వ్యాఖ్యలు సమర్థనీయమే

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ఇండియా కూటమిలోని పలు పార్టీలు అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని నొక్కి చెప్పాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు సమావేశమై చర్చించారు. రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలూ అంగీకరించారు.

## కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

ఆగస్టు 23, 2018 నుంచి అక్టోబర్ 30, 2019 వరకు జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా సత్యపాల్ మాలిక్ పనిచేశారు. ఆ సమయంలో ఓ పవర్ ప్రాజెక్ట్ టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేసింది. ఈ కేసులో తాజాగా ఆయన నివాసాల్లో సోదాలు జరిపిన సీబీఐ.. ఆయనతోపాటు మరో ఐదుగురి పేర్లను ఛార్జిషీటులో పేర్కొంది. దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. ప్రస్తుతం తాను ఆసుపత్రిలో ఉన్నానని, ఎవరితో మాట్లాడే పరిస్థితిలో లేనన్నారు. అనేకమంది శ్రేయోభిలాషుల నుంచి ఫోన్లు వస్తున్నాయని, వాళ్లతో మాట్లాడలేకపోతున్నానని పేర్కొన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభలో ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు కింద అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి పాలన పొడగించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన భారత గెజిట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపి వేస్తుందని పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రకారం, గవర్నర్ అధికారాలను ఇప్పుడు రాష్ట్రపతి ఉపయోగిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాన్ని పార్లమెంటు– స్వీకరిస్తుంది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయలేనప్పుడు సాధారణంగా రాష్ట్రపతి పాలన విధిస్తారు. రాష్ట్రపతి పాలన విధించడం పార్లమెంటరీ ఆమోదానికి లోబడి ఆరు నెలల వరకు ఉంటుంది. ఈ కాలంలో, కేంద్ర ప్రభుత్వం పాలనను పర్యవేక్షిస్తుంది. కొత్త అసెంబ్లీని ఎన్నుకోవడానికి కొత్తగా ఎన్నికలు జరగవచ్చు.

## ఆగస్టు నెలలో పెరగనున్న యూరియా వినయోగం

మొదటిపేజీ తరువాయి..

పత్తి, మక్క వంటి పంటలకు యూరియాను పైపాటు–గా వాడుతారని, ఇలాంటి పరిస్థితులలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తిన పంటల దిగుబడులపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. అయితే, ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతోందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా మాత్రమే జరిగిందన్నారు. ఇదే సమయంలో ఏప్రిల్ ప్రారంభం నాటి నిల్వలు కూడా వాడుకొని 5.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించి, అందులో 1.31 లక్షల మెట్రిక్ టన్నులు దేశీయంగా, 0.39 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి ద్వారా ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో దిగుమతిగా రావాల్సిన యూరియాకు సంబంధించి షిప్ మెంట్ వివరాలు ఇంకా రాలేదని మంత్రి అన్నారు. అంతేకాకుండా దేశీయ సంస్థల నుండి 11,000 మెట్రిక్ టన్నులు, ఇతరత్రా 7,000 మెట్రిక్ టన్నులు ఆగస్టులో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, వారు సరఫరా చేయలేమని తెలియజేసినట్టు– పేర్కొన్నారు. ఏప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు కొరత ఏర్పడిందని, ఈ విషయంలో కేంద్ర రసాయనాలు, ఎరువులు శాఖ మంత్రి జెపి నడ్డా తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా కోరారు. అదేవిధంగా ఈ ఆగస్టులో సరఫరా చేయలేమని చెప్పినందువల్ల ఏర్పడిన 18,000 మెట్రిక్ టన్నుల కొరతను భర్తీ చేయాలని అన్నారు. ఆగస్టు నెలలో కేటాయించిన విధంగా రాష్ట్రానికి దిగుమతి ద్వారా అందాల్సిన 39,600 మెట్రిక్ టన్నుల యూరియాను ఈ నెల 20వ తేదీకి ముందు రాష్ట్రానికి చేరే నౌకల ద్వారా ఇవ్వాలని అన్నారు. దాంతో పాటు– ఏప్రిల్ నుండి జూలై మధ్య ఏర్పడిన 2.10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరతను కూడా ఆగస్టు నెలలో మంజూరు చేయాలని లేఖ ద్వారా అభ్యర్థించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగు అవుతున్న పంటలకు యూరియా లభ్యత నిరవధికంగా ఉండేలా చూసేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# స్థానికత ఎలా కోల్పోతారు?

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు



వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసు కోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి. నిరక్ష రాస్యులైన తల్లిదండ్రులు ఉంటే.. 8వ తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్న విధంగా మీ వాదనలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పలు రాష్ట్రాల్లోస్థానిక వ్యవహారం పలు విధాలుగా ఉందని రాష్ట్రప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. పలు రాష్ట్రాల్లో స్థానికత వ్యవహారం పలు విధాలుగా ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ. అస్సాంలో 7 సంవత్సరాల నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో పేద, మధ్యతరగతి వాళ్లకు జరుగుతున్న ఉపయోగాన్ని విస్తృత కోణం నుంచి చూడాలని, అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని సింఘ్వీ కోరారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం తెలిపింది.

## ఢిల్లీలో టెస్లా రెండో అడుగు

### ముంబై తరువాత ప్రారంభానికి సిద్ధం
### 11న షోరూమ్ ప్రారంభానికి నిర్ణయం

న్యూఢిల్లీ,ఆగస్టు5 (సాక్ష్యం): ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి ఇప్పటికే అడుగుపెట్టింది. గత నెల 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైంది. దేశ రాజధాని ఢిల్లీలో తన సెకెండ్ షోరూంను తెరవబోతోంది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గల ఏరోసిటీలో టెస్లా సెకెండ్ షోరూంను ఆగస్టు 11న ఓపెన్ చేయనుంది.ఇందుకోసం వరల్డ్‌మార్క్ కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్నట్లు- తెలిసింది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను నెలకు రూ.25 లక్షలు అద్దె చెల్లించేలా కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది . రియర్‌వీల్ డ్రైవ్, లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. అయితే టెస్లాపై మోజుతో ఇండియాలో మార్కెట్ పెరుగుతందని భావిస్తున్నారు.

## మునుగోడుకోసం అవసమైతే మళ్లీ రాజీనామా

### మంత్రి పదవి ఇస్తే ప్రజలకు ఉపయోగపడేది
### పదవిని అడ్డంపెట్టుకుని పైరవీలు చేసే రకంకాను
### మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

నల్లగొండ,ఆగస్టు 5(సాక్ష్యం): కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ప్రజల కోసం మళ్లీ రాజీనామాకైనా సిద్ధమేనని.. అవసరమైతే మునుగోడుకు మళ్లీ ఉప ఎన్నిక తెస్తానని హాట్ కామెంట్స్ చేశారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తిత్వం నాది కాదని.. నాలాంటి వ్యక్తికి మంత్రి పదవి వస్తే ప్రజలకే మేలని అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ చేసినట్లు రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. రాజగోపాల్‌రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టుకుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాల నుకుకోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నేను ప్రభుత్వానికి ఏదైనా వ్యతిరేకంగా మాట్లాడితే మంత్రి పదవి రాలేదని మాట్లాడుతున్నానని అంటున్నారు. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి ఇస్తామని అధిష్ఠానం చెప్పినా కూడా మునుగోడు ప్రజల కోసం ఇక్కడ నుండే పోటీ- చేశానని చెప్పారు. పదవిని అడ్డుపెట్టుకుని కోట్లు సంపాదించే వాడికి పదవి కావాలి కానీ.. నాలాంటి వారికి ప్రజలే ముఖ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేటప్పుడే తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని.. ఆ తర్వాత ఎంపీ ఎన్నికల సమయంలోనూ అలాంటి హామీనే ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు గుర్తు చేశారు. పదవి ఇస్తారా.. ఇవ్వరా అనేది మీ ఇష్టం.. సీనియర్ నేతనే కాబట్టి మంత్రి పదవి ఆశించడంలో తప్పులేదంటూ మనసులో ఉన్నది చెప్పానని అన్నారు.

## నగరంలో మరోమారు భారీ వర్షం

### బంజారాహిల్స్, కూకట్‌పల్లిలో కుంగిన రోడ్లు

హైదరాబాద్,ఆగస్టు 5(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలో పలు చోట్ల మరోమారు భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్ లో రోడ్డు కుంగింది. అకస్మాత్తుగా రోడ్డు కుంగడంతో అటుగా వస్తున్న నీటి ట్యాంకర్ అందులో పడిపోయింది. ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్‌తోపాటు- క్లీనర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న జీహెచ్‌ఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగానే రోడ్డు కుంగినట్లు అధికారులు చెబుతున్నారు. కుంగిన చోట రోడ్డు కింద నాలా పైప్‌లైన్ ఉన్నట్లు- గుర్తించారు. రహదారి కుంగడంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనాన్ని తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి కూకట్‌పల్లి జాతీయ రహదారిపై ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద ఉన్న మ్యాన్‌హోల్‌తో పాటు రోడ్డు కుంగింది. దీంతో రహదారిపై రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. అదే రహదారిపై ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. ఫలితంగా స్టేషన్ నుంచి వై జంక్షన్ వరకు మురుగు నీరు ప్రవహిస్తోంది.

## పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి

హైదరాబాద్,ఆగస్టు 5(సాక్ష్యం): పత్రికలు సమాజానికి దర్పణం లాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విలీనం-విభజన' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని అవినీతిని ప్రజలకు జర్నలిస్టులు వివరించాలి. నిజాన్ని తెలియజేసి తీర్పును ప్రజలకే వదిలేయాలి. మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి. గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు. అలాంటి వారిని నిలువరించాలని ఓ మహిళ నాతో అన్నారు. పోలింగ్‌బూత్‌ల ద్వారా బూతు నేతల నోరు మూయించాలని ఆమెకు చెప్పానని వెంకయ్యనాయుడు అన్నారు. భాష విషయంలో నాయకుల తీరు మారాలని వెంకయ్యనాయుడు సూచించారు. సీనియర్ సంపాదకులు ఐ.వెంకట్రావు రాసిన విలీనం-విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, పుస్తక రచయిత ఇనగంటి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడారు. విలీనం - విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకాన్ని నేటితరం యువత తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పరిపాలన, విజ్ఞానం, వారి గురించి అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పుకొచ్చారు. పత్రికా సమాజానికి దర్పణం లాంటిదని... ఈ సమాజంలో ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని ఆకాంక్షించారు. మనం వ్యూస్ కోసం న్యూస్ చేయకూడదని.. దానికోసమే కాలమ్స్ ఉన్నాయని, రాసుకోవడానికి అందులో వాళ్ల అభిప్రాయాలు చెప్పొచ్చని పేర్కొన్నారు.

# సర్వీస్ రోడ్లను నిర్మించండి



మొదటిపేజీ తరువాయి..

గడ్కరీతో సుదీర్ఘంగా చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం గురించి ప్రయత్నాలు చేస్తున్నాం.. ప్లాన్స్ జరుగుతున్నాయన్నారు. పటౌడీ హౌస్ లో రెండు నెలల్లో పనులు మొదలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో అనుమతుల కోసం కొంత ఆలస్యం అవుతోందన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ పై మంత్రి స్పందించారు. నేను మా సోదరుడికి మంత్రి పదవి ఇప్పించే స్టేజ్ లో లేను. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం నాకు తెలియదు. నా చేతుల్లో ఏం లేదు. అధిష్టానం, ముఖ్యమంత్రి మంత్రి పదవుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటారు. నేను ఢిల్లీకి రాలేదు. మంత్రి పదవి అడగలేదు అని స్పష్టం చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల 30శాతం వేతన పెంపు డిమాండ్‌తో జరుగుతున్న సమ్మె వివాదంపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు బాధ్యతలు అప్పగించినట్లు- ఆయన తెలిపారు. కార్మికుల డిమాండ్లపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. కార్మికులకు జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌లో బతకాలంటే జీతాలు పెరగాలి. ఢిల్లీ పర్యటన తర్వాత నేను కార్మికులతో నేరుగా మాట్లాడతాను.

ఈ అంశాలన్నిటినీ దిల్ రాజుకు అప్పగించాము. ఆయన ప్రొడ్యూసర్ కౌన్సిల్‌తో చర్చలు జరుపుతున్నారుని వెల్లడించారు. ఆయన మరింత మాట్లాడుతూ, 'పాన్ ఇండియా సినిమాలు తీస్తున్నారు. టికెట్ ధరలు పెంచేందుకు మేము అనుమతులు ఇస్తున్నాము. కాబట్టి, కార్మికులు అడుగుతున్న డిమాండ్లపై చర్చించి, నిర్మాతలు తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

# ఈవిఎంలపై విశ్వసనీయత పోయింది



మొదటిపేజీ తరువాయి..

ఈసీ అధికారులతో సమావేశం అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగానే టిఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది. కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ బృందం పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్ లో ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు.

నవంబర్ లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు- కేటీ-ఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని బిఆర్ఎస్ కోరింది. మరోపక్క బీహార్ లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్టు- తెలిపారు. ముఖ్యంగా ఓట్లు- తొలగించేటటువంటి పక్రియను బూత్ స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఏర్పాటు- చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనర్హుడికి ఒక ఓటు- వచ్చినా సరే, ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు- కోల్పో వద్దన్నారు కేటీ-ఆర్. ఎన్నికల గుర్తులు నుంచి తమ పార్టీ సింబల్ అయిన కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలని.. గతంలో జరిగిన పలు ఎన్నికల్లో పోలివున్న గుర్తులవల్ల తమ పార్టీ అభ్యర్థులు నష్టపోయారని కేటీఆర్ గుర్తు చేశారు..




## బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

50శాతం పరిమితిని ఎత్తివేయాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించారని చెప్పుకొచ్చారు. బుధవారం జంతర్ మంతర్ వద్ద దాదాపు 20,000 వేల మందితో ఆందోళన నిర్వహిస్తున్నామని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందని ఉద్ఘాటించారు. మైనార్టీలను అడ్డుగా చూపుతూ బీసీలకు రిజర్వేషన్లు అడ్డుకోవడం సరికాదని మంత్రి వాకిటి శ్రీహరి హితవు పలికారు. బీజేపీ ఎమ్మెల్యేలు తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సపోర్టు చేశారని.. ఢిల్లీలో ఎందుకు మిన్నకుండిపోయారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లో కాకుండా ఢిల్లీలో ధర్నా చేయాలని సూచించారు. అసలు బీసీ రిజర్వేషన్ విషయంలో కవితకు ఏం సంబంధమని నిలదీశారు. కల్వకుంట్ల కుటుంబంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదని విమర్శించారు. పార్లమెంట్‌లో ఎంపీల వాయిదా తీర్మానాలు, ధర్నా, గురువారం రాష్ట్రపతిని కలుస్తామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## రాజ్యసభలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది రాక

మొదటిపేజీ తరువాయి..

తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్ ఉభయసభల్లోనూ ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహిస్తుండడం, ప్రతిపక్షాల గొంతులను అణచివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంతకు ముందు ఛైర్మన్ స్థానంలో ఉన్నవారు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడడం కూడా సమావేశాల్లో భాగమే అని భావించేవారన్నారు. కానీ ప్రస్తుతం సభల్లో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకుండా తమ ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారంటూ మండిపడ్డారు. హోంమంత్రి అమిత్‌షా సూచనల ప్రకారం సభలో నడుచుకుంటున్నారని.. అసలు సభను నడిపిస్తున్నది మీరా లేక అమిత్ షా నా? అని డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌ను ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలపై హరివంశ్ నారాయణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు సీఐఎస్ఎఫ్ సిబ్బందిని సభలోకి తీసుకువచ్చారని.. వారు ప్రతిపక్ష నేతలను తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకోకుండా నిరోధిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు రాజ్యసభలో గందరగోళం సృష్టించారు. వారి వాదనను హరివంశ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తోసిపుచ్చారు. ప్రతిపక్ష నేతలు సభను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. రాజ్యసభలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కేంద్రమంత్రి జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు ఎలా వ్యవహరించాలనే విషయాన్ని తాను చాలాసార్లు ఈ వ్యక్తులకు చెప్పినప్పటికీ వారు తమ తీరు మార్చుకోవట్లేదని మండిపడ్డారు. తాను దాదాపు 40 ఏళ్లకు పైగా ప్రతిపక్షంలో ఉన్నానని.. ప్రతిపక్ష స్థానాల్లో ఉన్న నేతలు ఎలా ప్రవర్తించాలో నేర్చుకోవాలంటే తన దగ్గర ట్యూషన్ చెప్పించుకోవాలని విపక్ష నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ◻

## ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం

### చేతల ప్రభుత్వమని చేసి చూపుతున్నాం
### ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

మేడ్చల్,ఆగస్టు 5(సాక్ష్యం): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ-, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మాటలతో కాకుండా పనుల చేసి తమది చేతల ప్రభుత్వమని చెబుతున్నామని అన్నారు. మేడ్చల్



పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మనుచౌదరితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని చెప్పారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందించామని.. మరో 60 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తికాగానే అందజేస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ- హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ-లు ఏర్పాటు- చేసి వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు- తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వజ్రేష్ యాదవ్, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కొండగట్టులో భారీగా భక్తుల రాక


జగిత్యాల,ఆగస్ట్5(సాక్ష్యం): అంజన్న పుణ్య క్షేత్రం కొండగట్టులో భక్తుల రద్దీ కారణంగా అన్నదానం టోకెన్ల కోసం కొట్లాట జరిగింది. కొండగట్టు- ఆంజనేయ స్వామి సన్నిధికి భక్తులు మంగళవారం భారీగా తరలివెళ్లారు. మంగళవారం పైగా శ్రావణ మాసం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున గుట్టకు చేరుకొని అంజన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. సూపరింటెంట్లు- సునీల్, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు- చేశారు. నిత్యం అన్నదానం చేసే సత్రం దగ్గర టోకెన్ల కోసం భక్తులు ఎక్కువ మంది రావడంతో స్వల్ప తోపులాట జరిగింది. మంగళవారం కేవలం 200 మంది భక్తులకు అన్నదానం అవకాశం కల్పించడంతో సుమారు 300 పైగా భక్తులు చేరుకున్నారు. దీంతో టోకెన్ల జారీ చేసే దగ్గర స్వల్ప తోపులాట జరిగింది. అన్నదానం టోకెన్ల సంఖ్యను పెంచాలని ఈ సందర్భంగా భక్తులు డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

### అన్ని విషయాలు అసెంబ్లీలో పెట్టి చర్చిస్తాం
### బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు
### మంత్రి పొంగులేటి ఘాటు హెచ్చరిక

ఖమ్మం,ఆగస్టు 5(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకున్నారని ముందే చెప్పామని అన్నారు. పిసి ఘోష్ నివేదికలో అన్నీ వివరంగా ఉన్నాయని, దోచుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనంలోకి వస్తారని పేర్కొన్నారు. డబ్బు తీసుకుని బిఆర్ఎస్ చెంపలు చెళ్లుమనిపించాలని పొంగులేటి స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో మంత్రి పర్యటించారు.

పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళాశాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నామని వెల్లడించారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు. ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ-, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి స్కూల్ విద్యార్థులతో పాటు- జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.



## బీజేపీ వైపు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల చూపు

హైదరాబాద్,ఆగస్ట్5(సాక్ష్యం): కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో ఉక్కిరిబిక్కిరవుతున్న గులాబీ పార్టీకి మరో సంక్షోభం వచ్చి పడింది. ఆ పార్టీకి చెందిన పది మంది మాజీ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు రెడీ అవుతున్నారు. వీరిలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. వీరు బీజేపీ వైపు అడుగులు వేస్తున్నట్టు- సంకేతాలు కూడా ఇచ్చారు. అయితే ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో చిక్కిన నలుగురు మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, రేగా కాంతారావు, పైలట్ రోహిత్ రెడ్డి కూడా పార్టీలో బీజేపీలో చేరబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. అదే విధంగా ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు చెందిన కీలక నేతలు బీజేపీ వైపు చూస్తున్నట్టు- సమాచారం. ఈ నెల 9న నలుగురు మాజీ ఎమ్మెల్యేలు ఢిల్లీలో బీజేపీ కీలక నేతల బీఎల్ సంతోష్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకొనేందుకు రెడీ అయిపోయారని సమాచారం. వీరిలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ఉన్నట్టు- తెలుస్తోంది. రెండో దఫాలో మరో ఆరుగురు బీజేపీలో చేరుతారని సమాచారం. అయితే బీజేపీతో ఇప్పటికే చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో పాల్గొన్న నేతలంతా బీఎల్ సంతోష్‌తో మంతనాలు సాగించినట్టు తెలుస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మరో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మరో మాజీ ఎమ్మెల్యేతో పాటు- మరో ఇద్దరు కీలక నేతలు కారు దిగుతారని సమాచారం.

## పుట్టిన బిడ్డలకు ముర్రుపాలు పట్టించడం శ్రేయస్కరం

మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 05 (సాక్ష్యం న్యూస్)
తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోగల ఇస్లాంపుర సెక్టార్ నందు గల రెడ్డి కాలనీ,హాన్మాన్ పేట అంగన్వాడి కేంద్రాలలో సిడిపిఓ మమతా ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు మంగళవారం నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ పుట్టిన



పిల్లలకు తల్లికి మొదటగా వచ్చే మురుపాలను బిడ్డకు గంటలోపు పట్టించాలని ఆ యొక్క మురుపాలలో కొలెస్ట్రాల్ ఉంటుందని ఆ యొక్క పాలు త్రాగించడం వలన ఆ యొక్క బిడ్డకు రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని ఆ యొక్క పాలు మొదటి టీకా తో సమానం అని అలాగే బిడ్డకు ఆరు నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదన్నారు. ఆరునెల నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని వివరించారు తదుపరి గర్భిణి స్త్రీ గృహలను సందర్శించి గర్భిణీ తీసుకుని జాగ్రత్తలు తీసుకునే ఆహారపు పదార్థాలు గురించి తెలియజేస్తూ పుట్టిన బిడ్డకు పాలు ఎలా పట్టాలి ఎప్పుడు ఎప్పుడు పట్టాలి అనే విషయాలని క్లుప్తంగా వివరించడం జరిగింది ఆపై 6నెలల పాపకు అన్నప్రాసన ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సంధ్య రమాదేవి మరియు పిల్లలు తల్లులు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ డివిజన్ ఆగస్ట్ 05 (సాక్ష్యం న్యూస్)
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కలిసి ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అరకొర వసతులతో ఉన్న ఏరియా ఆసుపత్రిని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే అదనపు సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు. డయాలసిస్ పేషెంట్ల కోసం అదనంగా మిషన్లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గతంలో బిల్లులు రాక ఆగిపోయిన వంద పడకల ఆసుపత్రి అదనపు భవన నిర్మాణాన్ని తాము




అధికారంలోకి వచ్చిన వెంటనే వేగవంతం చేశామని, దానిని 200 పడకల భవనంగా అదనపు సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నామన్నారు. పెరుగుతున్న వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని 16 కె.వి జననేటర్ సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోగుల సేవల కోసం అదనపు పారిశుద్ధ్య కార్మికులను నియామకం చేస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు అధునాతన మార్చురి, శవాలను భద్రపరిచే ఫ్రీజర్ రూములను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అత్యంత నైపుణ్యం కలిగిన డాక్టర్లు ఏరియా ఆసుపత్రిలో ఉన్నారని, ముఖ్యంగా ఆర్థోపెడిక్లో అత్యధిక సర్జరీలు చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఏరియా ఆసుపత్రి నిలిచిందని అన్నారు. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనే స్థితి నుండి సర్కారు దవాఖాన అద్భుతం అనే స్థాయికి సౌకర్యాలు మెరుగుపడ్డాయని నియోజకవర్గం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మిర్యాలగూడకు చేరుకున్న ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర

### స్వాగతం పలికిన సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 05 (సాక్ష్యం న్యూస్)
విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర మంగళవారం సాయంత్రం మిర్యాలగూడకు చేరుకుంది. పట్టణంలోని సుందరయ్య చౌరస్తా వద్ద సైకిల్ యాత్రను



సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ఐద్వా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పాలే భోంగు న వరలక్ష్మి, రవి నాయక్ స్వాగతం పలికారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ రాజీ లేని పోరాటాలు చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు గోవర్ధనా, అరుణ, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు కమ్మంపాటి శంకర్, జిల్లా అధ్యక్షులు నరేష్ జిల్లా నాయకులు సైదా నాయక్, జగన్ నాయక్, వీరన్న, రవీందర్ ,రమేష్, కావ్య, కిరణ్, స్పందన, ప్రసన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ పట్టణంలో కార్డన్ సెర్చ్

### సరైన పత్రాలు లేని 130 వాహనాలు సీజ్

నకిరేకల్ ఆగస్ట్ 05(సాక్ష్యం): నకిరేకల్ పట్టణ పరిధిలో మంగళవారం తెల్లవారు జామున





నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి ఆధ్వర్యంలో 5 మంది సీఐలు 20 యస్.ఐలు,50 మంది టీజీఎస్పీ సిబ్బంది మొత్తం కలిపి 300 మంది పోలీస్ సిబ్బందితో దాదాపు 350 ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు.ఇందులో భాగంగా సరియైన పత్రాలు లేని మొత్తం 130 వాహనాలు పట్టుబడగా, వీటిలో 120 ద్వి చక్ర వాహనాలు, 10త్రిచక్ర వాహనాలు,08 మంది అనుమానితులను గుర్తించడం జరిగిందని ఇందులో ఒక ఆస్తి సంబంధిత నేరస్తున్నీ అదుపులో తీసుకోవడం జరిగిందనీ జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ఇతర దేశాలు నేపాల్ నుంచి వచ్చిన ముగ్గురిని అదుపులోకి తీసుకోవడం జరిగింది వీరి ఆధారాలను చెక్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఒక షెడ్ లో అక్రమంగా ఉంచిన 15 ఆవు దూడలు పట్టుబడి చేయడం జరిగిందనీ వీటిని చట్టప్రకారం గోశాలకు తరలించడం జరుగుతుందన్నారు.గంజాయి సేవించినట్లుగా ఉన్న 18 అనుమానితులను అదుపులోకి తీసుకొని వీరందరికీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా కమ్యూనిటి కాంటాక్టు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా నకిరేకల్ పట్టణంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.
కాలనీల్లో, ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు.జిల్లాలో గంజాయిని ఆరికట్టడం కోసం మూడు దశల్లో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎక్కడైన గంజాయి సేవిస్తున్నట్లు, విక్రయించినట్లు, కానీ రవాణా చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి,సీఐలు రాఘవరావు, ఆదిరెడ్డి, కొండల్ రెడ్డి, కరుణాకర్, మహాలక్ష్మయ్య, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ హబ్ లో హడలెత్తించిన బ్లాస్టింగ్

### చిరాక్ స్కూల్ పక్కనే పేలుడు.. పిల్లల భద్రత గాలికొదిలిన నిర్మాణ సంస్థ

శేరిలింగంపల్లి, ఆగస్ట్ 5 (సాక్షం): ప్రముఖ విద్యాసంస్థ పక్కనే పేలుడు%ొ% తరగతుల్లో విద్యార్థులు






వణికిపోయే పరిస్థితి%ొ% ఇది హైటెక్ సిటీలో జరగడం తెలంగాణలో భద్రతా వ్యవస్థ ఏ మట్టానికి చేరిందన్నదాని చక్కటి ఉదాహరణ. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైటెక్ సిటీ పరిధిలో ఉన్న చిరాక్ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కనే సెల్లార్ బ్లాస్టింగ్ జరగడం కలకలం రేపింది. వృందావన్ నామిశ్రీ అనే నిర్మాణ సంస్థ చేపట్టిన ఈ పేలుడు ఘటన విద్యార్థుల్లో భయాందోళన కలిగించింది. పాఠాలు చెప్పే చోట పిల్లలు భయంతో ఏడుస్తూ పరుగులు పెట్టడం గమనార్హం. బ్లాస్టింగ్ శబ్దానికి తోడు స్కూల్ వైపు రాళ్లు ఎగిరిపడటంతో క్లాసుల మధ్యలోనే టీచర్లు కంగారుపడ్డారు. స్కూల్ యాజమాన్యం తెలిపిన ప్రకారం ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలు కావడంతో ప్రాథమిక చికిత్స అందించారు. బ్లాస్టింగ్‌కు ముందు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే, కనీస భద్రతా చర్యలు లేకుండానే వృందావన్ నామిశ్రీ సంస్థ చేపట్టిన ఈ చర్యపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి సున్నిత ప్రాంతంలో బ్లాస్టింగ్ చేయాలంటే శబ్ద నియంత్రణ, డస్ట్ షీల్డింగ్, సేఫ్టీ నెట్‌లు, ముందస్తు హెచ్చరికలు అవసరం. కానీ ఏ ఒక్కటి కనిపించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం.
స్కూల్ యాజమాన్యం గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంస్థపై కేసు నమోదైంది. విద్యాశాఖకు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ సంచితా రాహా తెలిపారు.
విద్యాసంస్థల పరిసరాల్లో పిల్లలు భయపడే పరిస్థితి ఏర్పడితే%ొ% చదువు ఎటు పోతుంది? తరగతుల్లో పిల్లలు వణికిపోతే, అది భద్రతా వ్యవస్థపై బలమైన ఎర్రగజ్జె. విద్యా వాతావరణంలో కలకలం రేపే ఈ రకమైన ఘటనలు పాలకుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తున్నాయి. ఇది ఒక్క ఇన్సిడెంట్ కాదు, దీని వెనుక ఉన్న వ్యవస్థలోని లోపాలే పెద్ద ప్రమాదానికి సంకేతం.
చిరాక్ స్కూల్‌లో రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, ఐటీ దిగ్గజాల పిల్లలు చదువుతున్నారు. అలాంటి స్కూల్ పక్కనే ఇంత నిర్లక్ష్యంగా పనులు జరగడం తల్లిదండ్రుల్లో ఆగ్రహం రేపింది. "సెక్యూరిటీ, క్లాస్ రూమ్ హైజీన్ పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తే%ొ% కనీస భద్రత కూడా లేకపోవడమేమిటి? వెలుగులో కనిపించే హైటెక్ సిటీలో భద్రతే లేకపోతే%ొ% పల్లెల్లో పరిస్థితి ఊహించదగినదే" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్‌కు అనుమతినిచ్చిన అధికారులు, నిర్మాణంపై పర్యవేక్షణ చేయాల్సిన శాఖలపై కూడా వేడెక్కే ప్రశ్నలు లేవుతున్నాయి.
"అనుమతులు ఇవ్వడమే కాదు, అమలుపై పర్యవేక్షణ ఉండాలి. లేకపోతే ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతూనే ఉంటాయి" అని విద్యా నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిల్లల భద్రతపై రాజీ పడే ప్రవర్తనను సహించరాదని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.


# పదవుల కోసం పాకులాడవలసిన అవసరం నాకు లేదు

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**ప్రజలు, ప్రజల సంక్షేమం, ప్రజల అభివృద్ధే ముఖ్యం అన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చింది మీరే, మాట తప్పింది మీరే అంటూ పార్టీ అధిష్టానం పై చురకలు విసిరిన ఎమ్మెల్యే**

చౌటుప్పల్ ఆగస్టు 05 (సాక్ష్యం)
మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నాపైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పైన ఉందని, మా ఇద్దరి పార్టీలు వేరైనా అభివృద్ధి మా ప్రధాన ఎజెండా అని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలం ఎనగంటి తండాలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి 33/11 సబ్ స్టేషన్ ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా



5 సబ్ స్టేషన్లు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా లోవల్టేజీ సమస్య లేకుండా ఇంకా కొన్ని సబ్ స్టేషన్ లను తీసుకురావడానికి ప్రపోజల్స్ పంపించానని అన్నారు. నల్గొండ జిల్లాలో మునుగోడు నియోజకవర్గం చాలా వెనుకబడి ఉందని అన్నారు. మంత్రి పదవి కావాలనుకుంటే నేను ఎల్బీనగర్ నుండి పోటీ చేసే వాడినని,మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసమే నేను ఇక్కడినుండి పోటీ చేశానని అన్నారు. పదవుల వెనకాల పాకులాడాల్సిన అవసరం నాకు లేదని, అదృష్టం ఉండి నాకు పదవి వస్తే అది మునుగోడు నియోజకవర్గ ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.రాజకీయాలు అడ్డం పెట్టుకొని వచ్చి వేలకోట్ల రూపాయలు దోచుకునే వారికి పదవులు కావాలి కానీ,రాజ్ గోపాల్ రెడ్డి కి. ప్రజలు కావాలి, ప్రజల సంక్షేమం కావాలి, ప్రజల అభివృద్ధి కావడమే కావాలని అన్నారు. మంత్రి పదవి ఇస్తానని అధిష్టానమే హామీ ఇచ్చిందని, ఇస్తారా ఇవ్వరా అనేది



వారికే తెలియాలి అని అన్నారు. ఇతర పార్టీల నుండి నిన్న, మొన్న వచ్చిన జూనియర్లకు ఇచ్చారని, పార్టీలో సీనియర్ నాయకుడిగా ఎంపీని గెలిపించమంటే గెలిపించానని, మీకు ఇవ్వాలనిపిస్తే ఇవ్వండని అధిష్టానాన్ని ప్రశ్నించారు. నేను మాట్లాడితే మంత్రి పదవి రాలేదని అలా మాట్లాడుతున్నారని కొందరు అంటున్నారని తెలిపారు. నాకు పదవులు ముఖ్యం కాదు నాకు కావాల్సింది ప్రజలు, ప్రజల బాగోగులు, ప్రజల అభివృద్ధి మాత్రమేనని తెలిపారు. ఏ పదవి లేకుండా ప్రజల మధ్యనే ఉంటా, ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటా, అవసరమైతే వాళ్లకోసం పోరాటం చేస్తా, త్యాగం చేస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వ నిబంధనల వల్ల నిజమైన లబ్ధిదారులకు కొందరికి ఇల్లులు రాలేదని,ఇల్లులు రాని వాళ్ళు ఎవరు కూడా బాధపడొద్దని, ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించే బాధ్యత నాదని అన్నారు.10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని, మన నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 ఇల్లులు కడుతున్నాం ఇది గొప్ప విషయం అని తెలిపారు. పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని,మన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో రేషన్ బియ్యం ఎవరు తినలేని పరిస్థితి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సన్నబియ్యంతో పేదవాళ్ల కడుపు నింపుతున్నాం అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ, ఈ ప్రజా పాలనలో పేదోలందరికీ న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో అధికారులు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలను నిర్మిస్తాం

**- జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

చౌటుప్పల్ ఆగస్టు 05 (సాక్షం )

యాదాద్రి భువనగిరి జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బలమైన ఉద్యమ



కార్యచరణను రూపొందిస్తామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి తెలిపారు . మంగళవారం సిపిఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన యానాల దామోదర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ..యాదాద్రి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ కి బలమైన పునాదులు ఉన్నాయని,తాత్కాలికంగా కొన్ని ఒడిదుడుకులు ఎందుర్కొన్నప్పకి వాటన్నింటినీ తట్టుకొని మళ్ళీ ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. పార్టీకి ఈ జిల్లాలో అనేక త్యాగాలు చేసిన చరిత్ర ఉందని, అదే స్పూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.జిల్లాలో అనేక సమస్యలు కొట్టుమిట్టడుతు న్నాయని పెండింగ్ ప్రాజెక్టు ను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని. ప్రభుత్వం ఈ జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయాలని లేని యెడల సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చెడె చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య,పల్లె శేఖర్ రెడ్డి,మున్సిపల్ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఏ ఐ వై ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్,రొండి నర్సింహా,బద్దుల సుధాకర్, టంగుటూరు రాములు, కుంటి పాపయ్య,సింగపంగ బుచ్చయ్య, రోషణ గారి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని వెంటనే అమలు చేయాలి

**లోక్‌సభలో గళమెత్తిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

రైతులకు పారదర్శకంగా సబ్సిడీలను అందజేయడం కోసం రైతుల భూ రికార్డులను డిజిటలైజేషన్ చేసి, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని వెంటనే అమలు చేయాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీనివల్ల రైతులు మోసపోకుండా, సబ్సిడీలు నేరుగా అర్హులైన వారికి అందుతాయని ఎంపీ డా.కడియం కావ్య వివరించారు. తెలంగాణలో ఏవైనా పైలట్ ప్రాజెక్టులు ఉన్నాయా? బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని ఎప్పుడు అమలు చేస్తారు? అనే ప్రశ్నలను కేంద్రాన్ని అడిగారు. ఈ ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మాడర్నైజేషన్ ప్రోగ్రాం ప్రస్తుతం అమలులో ఉందని తెలిపారు. అయితే, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా లేదు కనుక దానిని ఎప్పుడు అమలు చేస్తారో ప్రస్తుతం చెప్పలేమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ అమలుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలియజేసారు. ఈ విధానతో భూ రికార్డులను ఎవరూ నకిలీ చేయలేరని, ఎటువంటి మోసాలు లేకుండా రైతులకు సబ్సిడీలు నేరుగా అందుతాయని, రైతులకు అందించే ప్రభుత్వ పథకాలు సజావుగా అమలవుతాయని స్పష్టం చేశారు. రైతులకు ఉపయోగపడే ఈ ఆధునిక టెక్నాలజీ అమలుపై కేంద్ర ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాలని ఎంపీ డా. కడియం కావ్య ఈ సందర్భంగా కోరారు.



## పుట్టిన అరగంటలోపే తల్లి పాలు పట్టించాలి

ఆగస్టు 05 సాక్ష్యం న్యూస్ తొర్రూరు ప్రతినిధి

తొర్రూరు పట్టణ కేంద్రంలో ఆశా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమములో తల్లిపాల వారోత్సవాలు భాగంగా ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ...పుట్టిన అరగంటలోపే తల్లి పాలు పట్టించాలని అన్నారు, ఆ విధంగా చేయడం వల్ల పుట్టిన బిడ్డకు తల్లికి ఆరోగ్యంగా ఉండడమే కాకుండా బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా తోడ్పడుతుంది అలాగే బిడ్డకు ఇమ్యూనిటీ పెరిగి వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని అన్నారు.అదేవిధంగా యుక్త వయసులో అనీమియా ప్రివెన్షన్ మీద తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు,మన దగ్గర ఐరన్ సుక్రోస్ ఇంజక్షన్లు ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ఉన్నాయని ఋతుక్రమంలో ఏర్పడే మార్పులను గమనిస్తూ వారికి తగిన సలహాలు సూచనలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నందన, డాక్టర్ మానస డాక్టర్ మీరాజ్ డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ అనిల్,ఎం ఎల్ హెచ్పి లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం లు వారితోపాటు టీబీ ప్రోగ్రామ్ టిబి హెచ్ వి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోనే కోదాడ , హుజూర్ నగర్ లను ఆదర్శ నియోజక వర్గాలుగా తీర్చి దిద్దుతాం

## కోదాడ, హుజూర్ నగర్ లలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తాం

## కోదాడ, హుజూర్ నగర్ లకు మహర్దశ

కోదాడ, ఆగస్టు 5(సాక్ష్యం): కోదాడ,హుజూర్ నగర్ నియోజక వర్గాలను దేశంలోనే ఆదర్శ నియోజక వర్గాలుగా తీర్చి దిద్దాలన్నదే లక్ష్యం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాల లో అభివృద్ధి కార్యక్రమాల పై హైద్రాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి,జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ తో కలిసి రెండు నియోజక వర్గాల్లోనీ అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు.రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4460 ఎకరాలకు 47.64 కోట్ల రూపాయలతో పాలేరు వాగు పై నిర్మించటం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ని 54.03 కోట్ల రూపాయలతో 5000 ఎకరాలకి పాలేరు వాగు ద్వారా అందించటం జరుగుతుందన్నారు. %=%9 లిఫ్ట్ ఇరిగేషన్ మునగాల, నడిగూడెం మండలాలకి చెందిన 3500 ఎకరాలకి 8.45 కోట్లతో నిర్మించటం జరుగుతుందని చెప్పారు.మోతే లిఫ్ట్ ఇరిగేషన్ ని 244 కోట్ల రూపాయలతో 45,736 ఎకరాలకి 4.5 టి ఎం సి ల నీరు సరఫరా చేయటం జరుగుతుందని తెలిపారు.పులిచింతల వెనుక జలాలు ని ఉపయోగించుకొని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో 1450 కోట్ల రూపాయలతో 53000 ఎకరాలకి నీరు అందించటం జరుగుతుందని ఇప్పటికే 188.32 ఎకరాలకి భూ సేకరణ చేసి నష్ట పరిహారం అందించటం జరిగిందని జూలై 2026 నాటికి పూర్తి చేయాలని, పైపుల నిర్మాణం లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.పాలకీడు మండలం లో జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 10,000 ఎకరాలకి 302.20 కోట్లతో డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.కోమటికుంట, గుండ్లపహాడ్ చెరువులకి నీరు వచ్చేలా కాలువ ఏర్పాటు కి పరిశీలించాలని అధికారులకి సూచించారు.బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2041 ఎకరాలకి 26.02 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని జానపాడు, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం పూర్తి ఐతే శాశ్వతంగా నీరు అందించి పాలకీడు మండలం సస్యశ్యామలం అవుతుందని అన్నారు.నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ 3200 ఎకరాలకి నీరు అందించేందుకు 31 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. పులి చింతల ద్వారా విద్యుత్ తయారీ చేసిన నీటి ద్వారా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మేళ్లచెర్వు, కోదాడ, చిలుకూరు, చింతలపాలెం మండలాలకి చెందిన 14100 ఎకరాలకు 320 కోట్ల తో నిర్మించటం జరుగుతుందని తెలిపారు. మహంకాళిగూడెం, మంచ్య తండా ఎత్తి పోతల పథకాలకి మరమ్మతులు చేపించాలని అధికారులని ఆదేశించారు. బూరుగడ్డ చెరువు సర్వే చేసి కబ్జాలో ఉన్న వారిని తొలగించి సరిహద్దులు గుర్తించాలని తెలిపారు. తక్కువ ఖర్చు తో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తెచ్చేందుకు స్మాల్, మీడియం లిఫ్ట్ ఇరిగేషన్ లు నిర్మిస్తున్నామని రైతుల నుండి సేకరించిన భూములకి నష్ట పరిహారం ఇస్తామని ,పైపులు భూమి లోపటి నుంచి వేసి పైన సాగు చేసుకోవచ్చు అని భూ సేకరణ విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులను ఒప్పించాలని ఆదేశించారు.కోదాడ, హుజూర్ నగర్ లలో ఆధునికరణ బస్టాండ్ లకి పంద్రాగస్ట్ రోజున శంకుస్థాపన చేస్తా మన్నారు. కోదాడ బస్ స్టాండ్ ని ఆధునికరణ బస్ స్టాండ్ గా నిర్మించుటకి 16.89 కోట్లు, హుజూర్ నగర్ నందు బస్ స్టాండ్ కొరకు 3.52 కోట్లతో మంజూరు చేశామని పంద్రాగస్ట్ రోజు కోదాడ, హుజూర్ నగర్ ఆధునికరణ బస్ స్టాండ్లకి శంకుస్థాపన చేస్తామని అధికారులు ఏర్పాటు చేయాలని 6 నెలల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రయాణికులకి మెరుగైన సౌకర్యాలు అందిస్తూ,పార్కింగ్, కాంటీన్, ఏ సి వెయిటింగ్ హాల్, పిడింగ్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకి ఆదేశించారు.గరిడేపల్లి, నేరేడు చర్ల, మేళ్లచెరువు బస్టాండ్ లలో పరి శుభ్రం చేసి టాయిలెట్స్ నిర్మించాలని కోదాడ- జానపాడు వయా మఠంపల్లి, నేరేడుచర్ల నుండి జానపాడు, చెన్నాయి పాలెం,యాత వాకిళ్ల, గానుగబండ, మోతే మండలం సిరికొండ లకి, కాపుగల్లు, యర్రవరం బస్సు ఏర్పాటు చేయాలని కాలేజీ విద్యార్థులు, బస్సు లు ఇబ్బంది పడుతున్నారని పలువురు సూచించగా మంత్రి కోదాడ డిపో కి ఎక్కువ బస్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గడ్డిపల్లి, చిలుకూరు యంగ్ ఇండియా రెసిడెన్సీ యల్ పాఠశాలకి రోడ్లకి అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేయాలన్నారు.హుజుర్నగర్ నియోజకవర్గం లో 315.10 కోట్లతో 16 రోడ్ల పనులు 407.4 కి మి లు నిర్మిస్తున్నామని, 46.70 కోట్లతో 6 బ్రిడ్జి లు నిర్మిస్తున్నామని,హుజూర్ నగర్ లో 8 కోట్లతో ఆర్ %ఙ% బి గెస్ట్ హౌజ్ నిర్మిస్తున్నామని,డి ఎం ఎఫ్ టి 20.44 కోట్లతో 10 రకాల పనులు నిర్మిస్తున్నామని, పాలకీడు, చింతలపాలెం లో ప్రభుత్వ కార్యాలయాలు అలాగే కోదాడ నియోజకవర్గం లో 228.40 కోట్లతో 14 రోడ్ల పనులు 272 కి మి లు నిర్మిస్తున్నామని, 8 కోట్లతో మునగాల కొక్కిరేని బ్రిడ్జి నిర్మిస్తున్నామని,అనంతగిరి లో 43 కోట్లతో 3 బిల్డింగ్స్ నిర్మిస్తున్నామని,డి ఎం ఎఫ్ టి 6 పనులును 12.97 కోట్లతో నిర్మిస్తున్నామని, కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని ఎస్ ఈ సీతారామయ్యఎస్ ఈ సీతారామయ్య వివరించారు.గడ్డిపల్లి, చిలుకూరు యంగ్ ఇండియా రెసిడెన్సీ యల్ పాఠశాలకి రోడ్లకి అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేస్తేనే పాఠశాల పనులు వేగంగా పూర్తి చేయుటకి అవకాశం ఉంటుందనిఅలాగే సాలర్జాంగ్ పేటలో ఈద్గా, కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.



## విద్యార్థులకు నాణ్యత గల ఆహారం అందించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఖానాపురం ఆగష్టు 5 ( సాక్ష్యం న్యూస్ ) : విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యత గల ఆహారం అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్‌హో డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేటలోనిహౌస్కూల్ , వజీనపల్లిలోని నెక్కొండ మహాత్మ జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంను రుచి చూశారు. స్టాక్ ను



పరిశీలించారు. ముక్కిన బియ్యంను వండి పెట్టడంపై మెస్ ఇంఛార్జీలుహౌ మధర్ హుస్సేన్ ,భద్యయ్య అనే ఉ పాధ్యాయులపైహోకలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు అందించే భోజనం పట్ల నిర్లక్ష్యం వహించిన మధర్ హుస్సేన్ ,భద్యయ్య లకు మెమో జారీచేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. స్కూల్లో పిల్లలకు విద్య అందించే విధానాన్ని పిల్లల ద్వారా తెలుసుకున్నారు.

విద్యార్థులు రైట్ టు ఈక్వాలిటీగా ఉండాలన్నారు. పిల్లలకు సబ్జెక్టు మీద ఎలాంటి పట్టు ఉందో అని స్వయంగా పిల్లలకు ఇంగ్లీషు,హిందీ పాఠ్యాంశాలను చదివించారు. 9వ తరగతి పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. హిందీ సబ్జెక్టులో కొంచెం పిల్లలకి అర్థం అయ్యేలా బోధించాలని హిందీ టీచర్ ను ఆదేశించారు. క్లాస్ రూమ్ లో డిజిటల్ ప్యానెల్ మరియు కంప్యూటర్ ల్యాబ్ లో ఉన్న కంప్యూ టర్లు నిరుపయోగంగా ఉన్నందుకు ల్యాబ్ ఇంచార్జ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిజిటల్ ప్యానెల్ మరియు కంప్యూటర్స్ లను రిపేరు చేయించి వాడుకోలేక తీసుకురావాల్సిందిగా సూచించారు. మిడ్ డే మీల్స్ భోజనశాలను , స్టోర్ రూమ్ ను పరిశీలించి నాణ్యత లేని బియ్యాన్ని వాడకూడదని, తాజా కూరగాయలు వాడాలని ఇంచార్జ్ ను ఆదేశించారు. నాణ్యతతో రుచికరమైన భోజనం చేయడంతో పాటు వంటల్లో కారం తగ్గించాలని వంట మనుషులను ఆదేశించారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి పిల్లలతో వారి స్కూల్ గురించి విద్యాబోధన,రోజువారీగా భోజనం ఎలా ఉంటుంది అనే అంశంపై పిల్లలతో మాట్లాడి తెలుసుకున్నారు.అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల కనీస అవసరాలు మరియు భోజన శాలను పరిశీలించి భోజనంలో అధిక కారాన్ని వేస్తున్నందున కుక్ ను మందలించి కారం తగ్గించాలని , కారం ఎంతవేయలో తూకం వేసి హాస్టల్ ఇంచార్జ్ కి సూచించారు.స్కూల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించారు. కంప్లైంట్ డార్మెంటరీకి దగ్గరలో ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పిల్లలతో ఇంటరాక్ట్ అవుతూ సైన్స్ పట్ల వారికి ఉన్న అవగాహన వారి మాటల్లో తెలుసుకున్నారు.

పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం విషయంలో కావచ్చు విద్యాబోధన విషయంలో గానీ ఏ విధమైన సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్ దేనని, పిల్లల పట్ల నిబద్ధత కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ జయశ్రీ కిసూచించారు. కూరగాయల స్టోరేజ్ రూమ్ ను పరిశీలించి కుళ్లిపోయిన టమాటా బీట్రూట్ ను సరఫరా చేసినా కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ సరఫరా చేసే నిత్యావసరాలైన కూరగాయలు,పప్పు దినుసులు పాలు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరఫరా చేస్తున్నారా లేదా అనేది పాఠశాల యాజమాన్యం జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఉప్పు,కారం అధిక మోతాదులో వాడితే విద్యార్థులకు జీర్ణ సమస్యలు తలెత్తుతాయన్నారు. దీంతో చదువు పట్ల శ్రద్ధ తగ్గిపోతుందన్నారు. సమాజానికి భవిష్యత్ మేధావులను తయారు చేయాలని ,వారికి అవసరమైన భోజనం నాణ్యతతో ఉండాలన్నారు. హాస్టల్ లో ఏమైనా ఇబ్బంది గా ఉందా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని క్లాస్ రూమ్ లో విద్యార్థినిలతో కలెక్టర్ ఏకాంతంగా మాట్లాడారు. హాస్టల్ నిర్వహణపై ప్రిన్సిపాల్ జయశ్రీ , సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి అగ్రికల్చర్ అనురాధ ఖానాపూర్ తహసిల్దార్ రమేష్ , ఏ వో శ్రీనివాస్ తదితరులు వారి వెంట ఉన్నారు.

**సరిపడినంత యూరియా అందుబాటులో ఉంది :**

రైతులకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఖానాపురం సోసైటీ పరిధిలోని బుధరావుపేట కేంద్రాన్నిఆకస్మికంగా సందర్శించి రైతులతో కలెక్టర్ నేరుగా సంభాషించి, అధైర్య పడకూడదని సరిపడనంత యూరియా నిలువలు జిల్లాలో ఉన్నాయన్నారు. ప్రతి ఒక్క రైతుకు యూరియా సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. పిఎసిఎస్ లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి ఫోన్ పే ద్వారా రైతులకు యూరియా సరఫరా చేయాల్సిందిగా ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. రైతుల తాకిడి ఎక్కువగా ఉన్నందున బుధరావుపేటలో పిఎసిఎస్ సెంటర్ ను ఏర్పాటు చేయవలసిందిగా జేడి అగ్రికల్చర్ అనురాధ కు సూచనలు ఇచ్చారు. ఏరువాక సాగు బడి పంటల ఆరోగ్య దీపిక కార్డును ప్రతి ఒక్క రైతుకు అందించాలని ఆ కార్డు తో పిఎసిఎస్ సెంటర్స్ కి రావలసిందిగా జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. ప్రతి రైతు ఎకరానికి ఎంత యూరియా వాడాలి అనేది ఈ కార్డు ద్వారా వ్యవసాయ శాస్త్రజ్ఞులకు వారు క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు ఈ కార్డును చూపించి వారి పంట వివరాలను తెలుసుకొని ఏ ఏ జాగ్రత్తలు పాటించాల్సిందిగా శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చే విధంగా ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నానో ప్లస్ యూరియా వాడకం పై వ్యవసాయ అధికారులు రైతులలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

## మామునూరు ఎయిర్ ఫోర్టు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**కేంద్ర మంత్రిని కలసి వినతి పత్రం అందజేసిన వరంగల్ ఎంపీ , ఎమ్మెల్యేలు**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో, ఆగష్టు5 (సాక్ష్యం న్యూస్ ) :

న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని మంగళవారం శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్యలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వరంగల్ మామునూరు ఎయిర్ ఫోర్టు డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపినందుకు



వారు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్ ఫోర్ట్ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే, పెద్ద విమానాల రాకపోకలకు వీలు కల్పించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. ఎయిర్ ఫోర్టు భూసేకరణ కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రూ.205 కోట్ల నిధులు మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఆ భూమిని విమానాశ్రయ విస్తరణ కోసం ఉచితంగా అందజేస్తుందని ఎంపీ తెలియజేశారు. మామునూరు ఎయిర్ ఫోర్టు అభివృద్ధితో వరంగల్ ప్రజలకు మెరుగైన విమాన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, పర్యాటకం, వ్యాపారంతో పాటు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వరంగల్ లో విమానాశ్రయ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల కల్పన భూసేకరణ అనంతరం విమాన రాకపోకలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

## కల్మషం లేనిది.. కష్టాల్లో తోడుగా నిలిచేదేనిజమైన స్నేహం

**ఆర్థిక సాయం అందజేసి నిరూపించిన స్నేహితులు**

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:

శివంపేట మండల కేంద్రంలోని బిజిలి పూర్ గ్రామానికి చెందిన నరేష్ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని స్నేహితులు తెలుసుకొని.2002-2003, పదవ తరగతి స్నేహితులు అందరూ కలిసి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యం తెలిపి మేమున్నామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం ఆ కుటుంబానికి 31,000 వేలు రూపాయలు అందజేశారు. అందజేసిన వారిలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, కందికొండ అశోక్, సురేందర్ యాదవ్, జనార్ధన్ రెడ్డి, వెంకటేష్ ,చంద్రశేఖర్, శ్రీనివాస్ యాదగిరి సలీం తదితరులు ఆర్థిక సహాయం అందజేశారు.



## నేడు ఎపి కేబినేట్ సమావేశం

### ఉచిత బస్సు పథకంపై చర్చ

అమరావతి,ఆగస్టు 5(సాక్ష్యం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరగనుంది.. సచివాలయంలో జరిగిన ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించి ఆమోదం తెలపనుంది.. ముఖ్యంగా.. ఎంతోకాలంగా ఎదురుచూస్తోన్న మహిళలకు ప్రభుత్వం శుభవార్త చెప్పబోతోంది.. కేబినెట్ సమావేశంలో మహిళల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై చర్చించబోతున్నారు.. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి అధికారికంగా పేరు ఖరారు చేసి ప్రకటన చేయనుంది ప్రభుత్వం.. పలు సంస్థలకు భూ కేటాయింపులపై కూడా చర్చించనున్నారు.. నాలా చట్ట సవరణకు సంబంధించి కేబినెట్ లో చర్చిస్తారు.. ఎల్ఆర్ఎస్.. బీఆర్ఎస్ పై కూడా కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.. సీఎం అండ్ టీం సింగపూర్ టూర్ పై చర్చించనుంది మంత్రివర్గం.. ఇక, కేబినెట్ సమావేశం తర్వాత తాజా పరిణామాలపై సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు.. లిక్కర్ కేసులు.. నగదు బయట పడడం.. అరెస్ట్ లకు సంబంధించి కూడా చర్చించనున్నారు.. కాగా, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని మహిళలందరికి ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించేందుకు సిద్ధమైంది కూటమి ప్రభుత్వం.. దీనిపై ఇప్పటికే అధికారులు ఎ-కై-÷-సజ్



పూర్తి చేశారు.. అంతర్రాష్ట్ర పరిధిలో ఎక్కడి నుంచి ఎక్కడి-కై-నా మహిళలు జీరో టికెట్‌తో ఉచితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకుంటు-న్నారు.. మహిళా ఉద్యోగులు, ట్రాన్స్‌జెండర్లకు కూడా ఈ సౌకర్యం కల్పించబోతున్నారు.. మొత్తం బస్సుల్లో 74 శాతం బస్సులున్న పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ కేటగిరీ బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ఇప్పటికే రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు.. ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించినా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుంది.

## వివేకా హత్య కేసులో ముగిసిన దర్యాప్తు

### సుప్రీం కోర్టుకు తెలిపిన సిబిఐ అధికారులు

న్యూఢిల్లీ,ఆగస్ట్5(సాక్ష్యం): వైఎస్ వివేకా హత్యకేసుపై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సీబీఐ అధికారులు కోర్టు ముందు తమ వాదనలు వినిపించారు. ఈ కేసులో దర్యాప్తు ముగిసిందని సీబీఐ అధికారులు సుప్రీంకోర్టుకు స్పష్టం చేశారు. వివేకా హత్య కేసులో ఇంకా విచారించాల్సిందేమీ లేదని తేల్చిచెప్పారు. తమ తరఫు నుంచి దర్యాప్తు ముగిసిందని తెలిపారు సీబీఐ అధికారులు. న్యాయస్థానం దర్యాప్తుపై ఏమైనా ఆదేశాలిస్తే వాటిని అమలు చేస్తామని పేర్కొన్నారు. జస్టిస్ ఎంఎం సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు వివేకా హత్య కేసు విచారణ జరిగింది. వివేకా కుమార్తె సునీత తరఫు సీనియర్ కౌన్సిల్ వేరే కోర్టులో ఉన్నందున జూనియర్ లాయర్ విచారణ పాస్ ఓవర్ కోరారు. ఒకవేళ సుప్రీంకోర్టు ఆదేశిస్తే వివేకా హత్య కేసును తదుపరి కొనసాగిస్తామని సీబీఐ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ధర్మాసనానికి సీబీఐ అధికారులు వివరించారు.

## మామిడికాయలకు..తలకాయలకు తేడా తెలియని వ్యక్తి

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి నిమ్మల

విజయవాడ,ఆగస్ట్5(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోతున్న నావ అని.. దానిని కాపాడుకోవడానికే ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆరాటమంతా అని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రంలో కలియగ రాజకీయాలు నడుస్తున్నాయంటూ మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి రామానాయుడు కౌంటర్ ఇచ్చారు. మంగళవారం గుడ్లవల్లేరులో మంత్రి నిమ్మల రామానాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మామిడికాయలకు... తలకాయలకు తేడా తెలియని వ్యక్తి వైఎస్ జగన్ అని అభివర్ణించారు. వై నాట్ 175 లాంటిదే.. జగన్ 2.0 కూడా అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే మంచిని చెప్పాలని.. అంతేకానీ 2 కళ్లు పీకేస్తాం.. కాలు తీసేస్తాం... రప్పా రప్పా అంటూ నరికేస్తామంటే కుదురుతుందా అంటూ వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు.మద్యం కుంభకోణంలో జగన్ ముఠా లూటీ-ల సొమ్ము దొరకడంతో.. ఆయనలో ఆందోళన మొదలైందన్నారు. అదీకాక వైఎస్ జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని తెలిపారు. సంఘ విద్రోహ శక్తులు, ఉగ్రవాదుల మాదిరిగా వైఎస్ జగన్ ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. విధ్వంసం సృష్టించేందుకే.. పరామర్శల ముసుగులో వైఎస్ జగన్ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు.

## మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

విజయవాడ,ఆగస్ట్5(సాక్ష్యం): లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. ఇదే కేసులో అరెస్టయిన ఆయన.. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ మద్యం స్కామ్‌కు సంబంధించి ముగ్గురు వ్యక్తులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఎక్కడా మిథున్ రెడ్డి పాత్ర ఉందని చెప్పలేదంటూ ఆయన తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే మిథున్ రెడ్డిని సిట్ కస్టడీకి ఇప్పటి వరకు కోరలేదని వారు తెలిపారు. లిక్కర్ స్కామ్ జరగలేదని.. ఈ కేసులో అసలు మిథున్ రెడ్డి పాత్ర లేదని ఏసీబీ కోర్టుకు వారు స్పష్టం చేశారు. దాంతో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు.

# దేశానికి ఆదర్శంగా పి-4 కార్యక్రమం

**పేదరిక నిర్మూలనలో అతిపెద్ద ముందడుగు**

**సాయం కోసం ఎవ్వరినీ బలవంతం చేయొద్దు**

**అధికారులకు సిఎం చంద్రబాబు సూచన**

అమరావతి,ఆగస్టు 5(సాక్ష్యం): పేదరిక నిర్మూలనకు రాష్ట్రంలో చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమని చెప్పారు. సచివాలయంలో పీ-4 కార్యక్రమంపై మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీ-4 కార్యక్రమాన్ని ఈ నెల 19 నుంచి అమలు చేయాలని నిర్ణయించినట్లు- సీఎం తెలిపారు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదన్నారు. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. బంగారు కుటుంబాలకు కావాల్సింది భావోద్వేగాలతో కూడిన బంధం, చేయూత మాత్రమే. సీఎస్ఆర్ నిధులతో బిల్ గేట్స్‌తో పాటు- వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటు-ంబాలను ఆదుకోవడటమే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం. బంగారు కుటు-ంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుంది. ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అన్నారు. మంచి కార్యక్రమాలు అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తారు. ప్రజల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. కొందరికి ఆర్థిక వనరులున్నా పేదల్ని ఆదుకోవడానికి మనసు రాదు. కొందరికి మనసు ఉన్నా సమయం ఉ ండకపోవచ్చు. అలాంటి వారిని గుర్తించాలి. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే.. రేపు మార్గదర్శి అవ్వొచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు పీ-4 ద్వారా అదనపు సాయం అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనలు రేకెత్తించాలని అన్నారు. ఇప్పటి వరకు 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తయింది. 1,03,938 మందిని మార్గదర్శులుగా గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10లక్షల కుటు-ంబాలకు ఉన్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్న చిన్న వ్యాపారాలను మరింత పెంచుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. బంగారు కుటు-ంబాలను దత్తత తీసుకోవడంతోపాటు- గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు కొందరు ముందుకొస్తున్నారు. నేను 250 కుటు-ంబాలను దత్తత తీసుకోవడంతోపాటు- ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాంఅని సీఎం చంద్రబాబు తెలిపారు.



# స్మార్ట్ కార్డ్ తరహాలో రేషన్ కార్డు

**25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ**

**రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే యోచన**

**వయసుపైబడ్డ వృద్ధులకు, వికలాంగులకు ఇంటివద్దకే సరుకులు**

**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

విశాఖపట్నం,ఆగస్ట్5(సాక్ష్యం): రాష్ట్రంలో మరింత కొత్తగా.. వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తామని విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఏటీ-ఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మ్యాపింగ్ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నట్లు- పేర్కొన్నారు. రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం తీసుకున్నట్లు- చెప్పారు. నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ విషయంలో కూడా డిజిటల్ వారెంట్ కూపన్ను అందిస్తున్నట్లు- తెలిపారు. మూడు రోజులు ఉత్తరాంధ్రలో పర్యటించినట్లు- మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉ త్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు- చెప్పారు. నెలలో 15 రోజుల పాటు- రేషన్ సరుకులు అందజేస్తామని పేర్కొన్నారు. 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు ఇంటివద్దకే సరకులు అందిస్తామని వివరించారు. ఎండీయూ వాహనాలు తొలగింపు విషయంలో సుమారు రూ.200 కోట్లు నష్టం జరిగిన ముందుకు వెళ్యామని నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి, ఫేజ్ 2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించినట్లు- తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు- తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశాని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెట్టినట్లు-, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చినట్లు- ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నెలలో 15 రోజుల పాటు- రేషన్ సరకులు అందజేస్తున్నామని చెప్పారు. 65 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30 వరకు ఇంటివద్దే అందిస్తున్నామని వివరించారు. విశాఖపట్నం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో మంత్రి మాట్లాడారు. ప్రజలకు మరింత మెరుగ్గా రేషన్ సరకులు అందజేసేందుకు సుమారు రూ.200 కోట్ల భారం పడినా ముందుకు వెళ్లాం. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి ఫేజ్-2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించాం. ఫేజ్-3లో సాంకేతిక సమస్యలను అధిగమించి అర్హులందరికీ పథక ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటాం. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు- మా దృష్టికి వచ్చింది. దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశాం. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలుంటాయి. లబ్ధిదారులకు గ్యాస్ రాయితీ జమ కాకపోతే అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాలి. ఆగస్ట్ 25 నుంచి స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేస్తాం. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెంచాం.. చట్టంలోనూ మార్పులు తీసుకొచ్చాం. లీగల్ మెట్రాలజీ శాఖ కార్యకలాపాలను పెంచాం. గత సీజన్‌లో రైతుల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం సేకరించి రూ.12వేల కోట్లు- చెల్లించాం. ఏఐ సహాయంతో పౌర సరఫరాల శాఖలో డేటా అనాలసిస్ చేస్తున్నాం.. సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నాం. ప్రజలకు మరింత ఉ త్తమ సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో పనిచేయాలని నాదెండ్ల మనోహర్ అన్నారు.




# అసంఘటిత కార్మికుల రక్షణకు చర్యలు

### పట్టణాల్లో ఇంటిగ్రేటెడ్ కార్మిక భవనాల నిర్మాణం

### కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

విజయవాడ,ఆగస్టు 5(సాక్ష్యం): కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక, కర్మాగార, బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమశాఖ కార్యాలయంలో కార్మిక సంక్షేమ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి హజరైన మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల రక్షణకు కార్మిక శాఖ అనేక చర్యలు తీసకుంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఊచకోతకు గురయ్యారని, కూటిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా రంగాల కార్మికుల సంక్షేమంకు పెద్దపీట వేశామన్నారు.

అందులో భాగంగానే ప్రతి పట్టణంలో అడ్డాకూలీగా రోడ్లపై గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండ వారి కోసం పక్కా భవనాలను నిర్మించాలని ప్రతిపాదనను బోర్డు సమావేశంలో తీసుకున్నామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఇంటిగ్రేటేడ్ కార్మిక భవనాలను నిర్మించనున్నామని, క్రమంగా ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశానమన్నారు.

అంతేకాకుండ కార్మకులు, వారి కుటుంబ సభ్యులు నైపుణ్యం పెంచే విధంగా వారికి నైపుణ్య శిక్షణ అందించనున్నామన్నారు. అలాగే ప్రతి ప్యాక్టరీలో ఒక సేఫ్టీ అధికారిని ఏర్పాటు- చేయాలన్న ఆలోచన చేస్తున్నామని, దీంతో ప్రమాదాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడతాయన్నారు. ఇందుకోసం యూనివర్సిటీ-లతో ఎంఓయు చేసుకున్నామని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే పెట్టు-బడిదారుల్లో నమ్మకం పెరిగిందని, పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని, దీంతో మన రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఏడాదికి 50 రోజుల కంటే ఎక్కువ పనిచేసేవారిని కార్మికులుగా గుర్తిస్తున్నామని, నరేగా కార్మికులను గుర్తించడంతో రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కార్మికుల సంఖ్య పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో సెస్స్ వసూళ్ల శాతం పెంచటం దృష్టి సారించనున్నామని, వారి రక్షణ కోసం సెస్స్ వసూళ్లపై దృష్టిసారించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులను కూడా పరిగణలోకి తీసుకురానున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ మండలి ఛైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను పున:రుద్ధరిస్తున్నామన్నారు. కార్మికులు సంక్షేమ ఫలాలు సంపూర్ణంగా అందుకునేలా రిజిస్ట్రేషన్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆదేశాల మేరకు సెస్స్ కలెక్షన్లు పెరగడానికి కృషి చేస్తున్నామన్నారు. 2014-19 మధ్యలో కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అటు-పై అధికారం చేపట్టిన ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని అన్నారు.

దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న సంక్షేమ కార్యక్రమాలను అధ్యాయనం చేసి ఉత్తమమైన వాటిని మన రాష్ట్రంలో అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో కార్మిక శాఖ కమిషనర్ శేషగిరి బాబు, అడిషినల్ సెక్రటరీ గంధం చంద్రుడు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 2026 హజ్ యాత్రకు సన్నాహాలు

విజయవాడ,ఆగస్టు 5(సాక్ష్యం): 2026 హజ్ యాత్ర కోసం విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునఃకేటాయింపు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ముస్లిం సమాజం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ- చైర్మన్ షేక్ హసన్ భాషా తెలియజేశారు. మంగళవారం విజయవాడలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం విడుదల చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. దానికి సంబంధించిన మార్గదర్శకాలను పేర్కొంటూ ప్రభుత్వ ఉ త్తర్వులు జారీ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. 2025 సంవత్సరానికి విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ఎంచుకున్న తరువాత హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లిన 72 మంది యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. 1,00,000 ల ఆర్థిక సహాయం మంజూరు చేసి విడుదల చేయవలసిందిగా కోరుచున్నమన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మరింత మంది హజ్ యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ను ఎంచుకునేలా ప్రోత్సహించడంలో సహాయ పడుతుందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో 2025 హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రికి రాష్ట్ర ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలిజేస్తుందన్నారు. 2025 సంవత్సరానికి రాష్ట్రం నుండి మొత్తం 1,618 హజ్ యాత్రికులు వెళ్లగా, రాష్ట్ర ప్రభుత్వం చేసిన విస్తృత ఏర్పాట్లతో వారి యాత్ర ఆధ్యాత్మికంగా, సంతృప్తికరంగా సాగిందన్నారు. విజయవాడ లేదా గుంటూరు పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారి పక్కన 5 నుండి 6 ఎకరాల స్థలాన్ని శాశ్వత హజ్ హౌస్ నిర్మాణం కోసం ఈఉఆ ద్వారా కేటాయించవలసిందిగా కోరుచున్నామన్నారు.

## ఎంపీఎల్ సహకారంతో విద్యా వాలంటీర్ల నియామకం

- విద్యార్థుల అభ్యున్నతి కోసం విద్యా వాలంటరీలు




**చిట్యాల ఆగస్ట్ 05(సాక్ష్యం)** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని ఆలోచనతో గ్రామస్తుల కోరిక మేరకు వట్టిమర్తి, నేరడ, గోపాలయపల్లి గ్రామాలకు కలిపి 5గురు వాలంటీర్లను నియమించడం జరిగిందని ఈ విద్యా సంవత్సరం నుండి వారి నియామకం అమలవుతుందని ఎంపిఎల్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, జిఎం సదన్ బాబు లు తెలిపారు. ఈ నియామక పత్రాలనువట్టిమర్తి గ్రామంలో నర్రా మోహన్ రెడ్డి,నేరడ గ్రామంలో ఎన్నారై అమరేందర్ రెడ్డి,గోపలాయపల్లి లో గోసుల భద్రాచలం చేతులమీదుగా వాలంటీర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నారై అమరేందర్ రెడ్డి, నర్రా మోహన్ రెడ్డి లో మాట్లాడుతూ ఎం పి ఎల్ యాజమాన్యం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు జోగారావు, కరుణాకర్, వినయ్ రెడ్డి, సాగర్ల నరేష్,దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, బెల్లం నర్సిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి
## దేవాలయానికి విరాళాలు



**కోదాడ ఆగస్టు 5( సాక్ష్యం)** కోదాడ పరిధిలోని బాలాజీనగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి మంగళవారం పలువురు విరాళాలు ఇచ్చారు. తుమ్మల. నరసింహారావు, సుకన్య లక్ష్మీ రూ.4016లు, వేజెల్ల రంగారావు రాఘవ రాణి రూ. 2016 లు, 5 కేజీల గ్యాస్ చిన్న గ్యాస్ స్టవ్ దేవాలయానికి అందజేశారు. హాజీ నాయక్, భక్తులు పాల్గొన్నారు.

### మూగజీవాలకు ప్రభుత్వ
## పశువైద్య సేవలు సమర్థంగా, అందాలని జిల్లా కలెక్టర్

**సాక్షి న్యూస్ ( ఆగస్ట్ 5) మెదక్ జిల్లా ప్రతినిధి** మెదక్ జిల్లా కేంద్రంలో, శంకరంపేట మండల కేంద్రంలో పశు వైద్యశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రం, శంకరంపేట మండలం లోని పశు వైద్య శాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కార్యాలయ పనితీరును, పశువైద్యుల హాజరు, ఔషధాల నిల్వలు, రోగ నిర్ధారణ పరికరాల వినియోగం, రికార్డ్ నిర్వహణ, పశువులకు వ్యాక్సినేషన్ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పశువైద్య సేవలు సమర్థంగా, సమయానికి అందుబాటులో ఉండాలని రైతులుపశుపాలకు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అన్నారు ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పశువులకు ఎలా వైద్యం చేస్తున్నారో ప్రత్యక్షంగా పరిశీలించి, మండల పశు సంపద వివరాలు , మందుల నిల్వలు అడిగి తెలుసుకున్నారు. మూగజీవాలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పశు వైద్య ఆసుపత్రి సిబ్బంది సమయపాలనతో విధులకు హాజరవుతూ సేవలు విస్తృత పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడి వెంకటయ్య, పశువైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**చిట్యాల ఆగస్ట్ 05(సాక్ష్యం)** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ఏసిడిపిఓ వెంకటమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది అనంతరం మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదట టీకాగా పనిచేస్తుంది పుట్టిన బిడ్డకు అరగంటలోపు తల్లిపాలు పట్టిస్తే బిడ్డకు వరం తల్లిపాలు ఎంతో పౌష్టికాహారం అని తెలుసుకోవాలని ప్రతి తల్లికి అవసరం పోత పాల కంటే తల్లిపాలు తాగితే పిల్లలు బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో రోగనిరోధక శక్తి పెరుగుతారు తల్లిపాలు బిడ్డకు పట్టినట్లయితే తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుంది అని సూచించారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప వేరే ఆహారం పెట్టకూడదు. ఏడవ నెల నుండి తల్లిపాల తో సహా అనుబంధ హారం అందించాలి రెండు సంవత్సరాల వరకు తప్పనిసరిగా అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత,అంగన్వాడి టీచర్ దాడి అరుణ,అపర్ణ,శోభారాణి,జ్యోతి కృష్ణవేణి తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్యం విద్య సామాజిక అభివృద్ధే కిశోర రక్ష లక్ష్యం

- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు






**ఖానాపురం ఆగష్టు 5( సాక్ష్యం న్యూస్ ) :** బాలికల ఆరోగ్యం, విద్య సామాజిక అభివృద్ధే కిశోర రక్ష ప్రోగ్రాం లక్ష్యమని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు.ఖానాపురం మండలం అశోక్ నగర్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్నివరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు సందర్శించారు. కిశోర రక్ష ప్రోగ్రాం జరుగుతున్న విధానాన్ని పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రోగ్రాం ని విద్యార్థులందరికీ పరీక్షలు చేసి వారి ఆరోగ్య విషయాలను హెల్త్ ప్రొఫైల్ కార్డులో రాయాలని అందరికీ అన్ని పరీక్షలు చేసి నమోదు చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్యం శారీరకంగా మానసికంగా బాగున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పలు పరీక్షల ద్వారా పోషకాహార లోపం వల్ల కానీ ఇతరేమైనా అనారోగ్య సమస్యలున్నా కూడా వాటికి తగిన విధంగా మందులు కానీ ఆరోగ్య విద్య ద్వారా గాని రిఫరల్ సర్వీస్ ద్వారా కాని వారిని ఆరోగ్యవంతులుగా చేయడం కిశోర రక్ష ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. హాస్టల్లోని స్టోర్ రూమ్ ,వంటగది భోజన శాల మొదలగు వాటిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేనక ,పల్లె డాక్టర్ కల్పన, ఆర్ బీఎస్ కె డాక్టర్ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి ,ల్యాబ్ టెక్నీషియన్ నవీన్ , ఎన్ సీడీ నర్సింగ్ ఆఫీసర్ సబిత ,వైద్య సిబ్బంది రమాదేవి రమ్య,దివ్య, అన్నపూర్ణ , ఉపాధ్యాయ బృందం ఆశాలు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు




**నర్సంపేట ఆగష్టు5(సాక్ష్యం న్యూస్ ) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ కళాశాలల్లో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ బానోత్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రక్షాబంధన్ సంవత్సరంలో ఒక్కసారి వచ్చే పండుగ అని, ఈ పండుగను ఒకరికి ఒకరు కష్ట సుఖాల్లో రక్షణగా ఉంటామని ప్రమాణం చేస్తూ ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకుంటారు అని అన్నారు. చాలా మంది రక్షాబంధన్ కేవలం అన్నా చెల్లెళ్ళకు మాత్రమే ప్రత్యేకమయినది అని భావిస్తారు కానీ ఈ రాఖీ నీ ఎవరికి ఎవరు అయినా కట్టుకోవచ్చు ఇది కేవలం ఇరువురి రక్షణకు సంబంధించిన పండుగ అని అన్నారు. భార్య భర్తలు, అన్నా చెల్లెలు, స్నేహితులు అందరూ కట్టుకోవచ్చు అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలోసంతోష్, ఓం ప్రకాష్,గణేష్,జగన్, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# దోమలపై సమరం

- పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కలెక్టర్ - ఫాగింగ్ నిర్వహించాలి
- డ్రైనేజీలు క్లీనింగ్ చేయాలి, ట్యాంకులు శుభ్రపరచాలి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందాలి
- నీరు నిల్వ ఉండకూడదు, దోమలు పుట్టకుండా - కుట్టకుండా ప్రణాళిక బద్ధమైన చర్యలు
- మెదక్ మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ (5) ఆగస్టు** జిల్లాలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం 04 రోజులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు మొదటి రోజులో భాగంగా కలెక్టర్. మెదక్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా వివిధ వార్డులను సందర్శిస్తూ పాత టైర్లు, గోళాలు, నీరు నిల్వ ఉండు వాటిని పరిశీలించి దగ్గరుండి పారబోయించారు. నిల్వ ఉండు ప్రదేశాల్లో దోమలు గుడ్లు పెట్టి లార్వాలను ఉత్పత్తి చేసి దోమల సంతతిని పెంపొందించుకొని క్యూలెక్స్, ఎనాపిల్స్, దోమల రూపంలో మలేరియా, డెంగ్యూ విష జ్వరాలతో పాటు ప్రజలకు అంటూ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని దోమల నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలన్నారు. మున్సిపాలిటీలు,జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించవలెను. అని ఇందులో భాగంగా డ్రైడే యాక్టివిటీస్ నిర్వహించవలెనని తెలిపారు తెలిపారు. గ్రామపంచాయతీలోని పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ,ఏఎన్ఎంలు, ఎస్ ఎస్ జి మెంబర్లు మరియు మల్టీపర్పస్ వర్కర్లు ఒక టీం గా ఏర్పడి ప్రతి ఇంటి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలోని పరిసరాల్లో గల నీటి తొట్లు ,పాత టైర్లు కొబ్బరి బోండాలు పూలకుండీలు ,ప్లాస్టిక్ బకెట్లు మొదలైన వాటిని పరిశీలించవలెనని చెప్పారు. అట్టి నిల్వ ఉన్న నీళ్లలో దోమల లార్వా లేకుండా నీళ్లను తొలగించవలెను. అన్నారు పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించవలెను. చెప్పారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా గ్రామాలను సందర్శించి లార్వా లేకుండా అన్ని ఇండ్లు ఉండే విధంగా చూడాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చూడవలెను అదేవిధంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులు సబ్బుతో చేతులు కడుక్కునే విధంగా అవగాహన కల్పించవలెను. అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

### మద్దూరి లక్ష్మీ కుటుంబానికి
## ఆర్థిక సాయం అందజేసిన పీఏసీఎస్ చైర్మన్

- చింతల వెంకట్ రామ్ రెడ్డి



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** వంపేటమండల కేంద్రంలోని ఉసిరిక పల్లి (కొట్టాల) గ్రామానికి చెందిన మద్దూరి శ్రీశైలం వారి తల్లి మద్దూరి లక్ష్మీ మరణించడం జరిగింది . ఆ విషయమును గ్రామస్తులు శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం తెలిపి నేనున్నాను అని భరోసా కల్పించి ఆ కుటుంబానికి తన సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాలరెడ్డి, శేఖర్ గౌడ్, సత్యగౌడ్, లక్ష్మి నారాయణ, బిక్షపతి గౌడ్, రాంచేందర్ గౌడ్ ప్రవీణ్,దుర్గ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్ట్ అక్రమ నిర్బంధంపై
## సీపీకి జర్నలిస్టుల పిర్యాదు

- శాంతిభద్రతల పరిరక్షణలో జర్నలిస్టుల సహకారం అవసరం
- మెరుగైన సమాజం కోసం కలసి పని చేయాలి సీపీ సీవీ ఆనంద్



**సికింద్రాబాద్, ఆగస్టు 5 (సాక్ష్యం)** ఛోటా న్యూస్ యాప్ పైన కేసును నమోదు చేయడంపైన, అదే విధంగా సికింద్రాబాద్ బిగ్ టీవీ జర్నలిస్టు నర్సింగ్ రావును అన్యాయంగా నిర్బంధించడంపై జర్నలిస్టులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టులు, నార్త్ జోన్ జర్నలిస్టుల ప్రతినిధి బృందం, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ను కలిసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీ స్పందిస్తూ కేసును తొలగిస్తామని హామీ నివ్వడంతో పాటు మరొక్కసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. సీపీ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసుల పాత్రతో పాటు జర్నలిస్టుల సహకారం కూడా ఎంతైనా అవసరమని తెలిపారు. వార్తా ప్రసారంలో సమ్యమానం పాటించాలని, వీడియోల ప్రసారంలోను సున్నితమైన అంశాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ వాస్తవాల ఆధారంగా ప్రచురించిన చోటా న్యూస్ అప్పై ఇలా క్రిమినల్ కేసు నమోదు చేయడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని సీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఇకపై ఇటువంటి సంఘటనలు పునరావృతం చూడాలని కోరారు. సీపీ స్పందన పట్ల జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలు ప్రముఖ మీడియా సంస్థల ప్రతినిధులు గోపి యాదవ్, నగేష్, కునాల్, సురేష్, రత్న కుమార్, రాఘవ, ప్రవీణ్, నార్త్ జోన్ జర్నలిస్టులు రమేష్, నర్సింగ్, శ్రీకాంత్, బాలకృష్ణ, నరేష్, వంశీ, వాసు, మల్లికార్జున్, శ్రీనివాస్, భాగ్యనగర్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి చందు, పాల్గొన్నారు.

## ఇమామ్ మోజంలకు గౌరవ వేతనం ఇవ్వాలి

- యధావిధిగా గత కెసీ ఆర్ ప్రభుత్వంలో ఇచ్చినట్టు గౌరవ వేతనం ఇవ్వాలి
- మాజీ కో–ఆప్షన్ సభ్యుడు ఎండి లాయక్



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి లాయక్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చినట్టుగా గౌరవ వేతనం ఇవ్వాలి దేశంలో ఎక్కడా లేనివిధంగా మరి తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఇమామ్ మోజంలను గౌరవ వేతనం ఎలాంటి నిబంధనలు లేకుండా ఇచ్చారు మరి ఇప్పుడున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్కమ్ సర్టిఫికెట్ అడుగుతున్నారు మరి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు మనతెలంగాణ రాష్ట్రంలోని మసీదులలో పనిచేస్తా ఉన్నారు మరి వారికి ఇన్కమ్ సర్టిఫికెట్లు ఎలా వస్తాయి అని ఆలోచించాల్సిందిగా ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కోరుతా ఉన్నాను ఇప్పుడు ఆదయాద్వీకరణ పత్రం. అడగడం సరైంది కాదు మరి వాళ్లు ఎక్కడి నుంచి తీసుకొస్తారు వాళ్ల దగ్గర సమయం కూడా ఉండదు ఆధార్ కార్డు పాన్ కార్డు ప్రతిపాదికన గత ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది మరి ఇప్పటి వరకు కూడా అలాగే ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కూడా అదే ప్రకారం ఇచ్చారు ఇప్పుడు కొత్త నిబంధన పెట్టడం వలన ఇమామ్ మౌజం లుఇబ్బంది పడుతున్నారు అని నిబంధనను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని అలాగే ఎన్నికల అప్పుడు ఇమామ్ మోజం లకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం టిఆర్ఎస్ ప్రభుత్వం 5000 ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇమాములకు12000, మోజంలకు 10000, ఇస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా వారి గౌరవేతనం వెంటనే చెల్లించాలనిడిమాండ్ చేశారు.

## హైటెక్ హబ్‌లో హడలెత్తించిన బ్లాస్టింగ్

- చిరాక్ స్కూల్ పక్కనే పేలుడు.. పిల్లల భద్రత గాలికొదిలిన నిర్మాణ సంస్థ..

**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 5 (సాక్షం):** ప్రముఖ విద్యాసంస్థ పక్కనే పేలుడు%ా% తరగతుల్లో విద్యార్థులు వణికిపోయే పరిస్థితి%ా% ఇది హైటెక్ సిటీలో జరగడం తెలంగాణలో భద్రతా వ్యవస్థ ఏ మట్టానికి చేరిందన్నదాని చక్కటి ఉదాహరణ. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైటెక్ సిటీ పరిధిలో ఉన్న చిరాక్ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కనే సెల్లార్ బ్లాస్టింగ్ జరగడం కలకలం రేపింది. వృందావన్ నామిశ్రీ అనే నిర్మాణ సంస్థ చేపట్టిన ఈ పేలుడు ఘటన విద్యార్థుల్లో భయాందోళన కలిగించింది. పాఠాలు చెప్పే చోట పిల్లలు భయంతో ఏడుస్తూ పరుగులు పెట్టడం గమనార్హం. బ్లాస్టింగ్ శబ్దానికి తోడు స్కూల్ వైపు రాళ్లు ఎగిరిపడటంతో క్లాసుల మధ్యలోనే టీచర్లు కంగారుపడ్డారు.

**సేఫ్టీ లేని పేలుడు%ా% సందేహాలకు దారి**

బ్లాస్టింగ్‌కు ముందు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే, కనీస భద్రతా చర్యలు లేకుండానే వృందావన్ నామిశ్రీ సంస్థ చేపట్టిన ఈ చర్యపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి సున్నిత ప్రాంతంలో బ్లాస్టింగ్ చేయాలంటే శబ్ద నియంత్రణ, డస్ట్ షీల్డింగ్, సేఫ్టీ నెట్‌లు, ముందస్తు హెచ్చరికలు అవసరం. కానీ ఏ ఒక్కటి కనిపించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం.స్కూల్ యాజమాన్యం గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంస్థపై కేసు నమోదైంది. విద్యాశాఖకు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ సంచితా రాహా తెలిపారు. **తరగతుల్లో భద్రత గల్లంతైతే, అభ్యాసానికి అర్థమేమి మిగులుతుందా?** విద్యాసంస్థల పరిసరాల్లో పిల్లలు భయపడే పరిస్థితి ఏర్పడితే%ా% చదువు ఎటు పోతుంది? తరగతుల్లో పిల్లలు వణికిపోతే, అది భద్రతా వ్యవస్థపై బలమైన ఎర్రగజ్జె. విద్యా వాతావరణంలో కలకలం రేపే ఈ రకమైన ఘటనలు పాలకుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తున్నాయి. ఇది ఒక్క ఇన్సిడెంట్ కాదు, దీని వెనుక ఉన్న వ్యవస్థలోని లోపాలే పెద్ద ప్రమాదానికి సంకేతం.

**ప్రముఖుల పిల్లలే ఉన్నా%ా% సెక్యూరిటీ లేదు!**

చిరాక్ స్కూల్‌లో రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, ఐటీ దిగ్గజాల పిల్లలు చదువుతున్నారు. అలాంటి స్కూల్ పక్కనే ఇంత నిర్లక్ష్యంగా పనులు జరగడం తల్లిదండ్రుల్లో ఆగ్రహం రేపింది. "సెక్యూరిటీ, క్లాస్ రూమ్ హైజీన్ పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తే%ా% కనీస భద్రత కూడా లేకపోవడమేమిటి? వెలుగులో కనిపించే హైటెక్ సిటీలో భద్రతే లేకపోతే%ా% పల్లెల్లో పరిస్థితి ఊహించదగినదే" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**అనుమతి ఇచ్చినవారి నీతిహీనత ఎక్కడిదీ?**

బ్లాస్టింగ్‌కు అనుమతినిచ్చిన అధికారులు, నిర్మాణంపై పర్యవేక్షణ చేయాల్సిన శాఖలపై కూడా వేడెక్కే ప్రశ్నలు లేవుతున్నాయి. "అనుమతులు ఇవ్వడమే కాదు, అమలుపై పర్యవేక్షణ ఉండాలి. లేకపోతే ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతూనే ఉంటాయి" అని విద్యా నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిల్లల భద్రతపై రాజీ పడే ప్రవర్తనను సహించరాదని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా పోస్టర్ తయారీ పోటీలు





**సికింద్రాబాద్ ఆగస్టు 5 (సాక్ష్యం)** భారత మహిళా సైంటిస్ట్ అసోసియేషన్ ( ఐ డబ్ల్యూ ఎస్ ఏ) హైదరాబాద్ బ్రాంచ్, అత్తాపూర్ లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ కలిసి మనిషి ఆరోగ్యంపై కల్తీ ఆహారం చూపే ప్రభావాలపై అద్భుతమైన పోస్టర్ తయారీ పోటీని సంయుక్తంగా నిర్వహించారు.డాక్టర్ పద్మజ, ప్రొఫెసర్ విజయ ఖాదర్, డాక్టర్ కల్పన, డాక్టర్ సత్యవాణి ఈ పోటీకి న్యాయనిర్ణేతలుగా హాజరయ్యారు.6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు 35 మందికి పైగా విద్యార్థులు చురుకుగా పాల్గొని డిజైన్లు, సృజనాత్మకత ద్వారా ఈ అంశంపై తమ ఆలోచనలను ప్రదర్శించారు. విద్యార్థులు తమ పోస్టర్లను కూడా ప్రేక్షకులకు వివరించారు. డాక్టర్ పద్మజ ప్రేక్షకులను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే ఆహార కల్తీనిఆ ఆపే మార్గాలపై చర్చగా జరిపారు. తర్వాత డిజైన్, సందేశం ఆధారంగా ముగ్గురు ఉత్తమ విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతిని అన్వేష హోతా గెలుచుకున్నారు. రెండవ బహుమతిని ఎస్. సూర్యవిఘ్నేష్, మూడవ బహుమతిని కేతన్ రెడ్డి యద్దుల గెలుచుకున్నారు. తనిష్కా తన్మయి దాష్ కు కన్సోలేషన్ బహుమతి లభించింది.స్కూల్ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయనిర్ణేతలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా బృందం ఇచ్చిన మార్గదర్శకత్వాన్ని అనుసరించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రారంభించాలని ఆమె సూచించారు.

### వివాహిత ఆత్మహత్య
## విచారణ చేపట్టిన పోలీసులు



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండలం చండీ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. గ్రామస్థుల వివరాలు.. గ్రామాలు చెందిన కమ్మరి మంజుల(23) అనే వివాహిత తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించటంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలో వసతి గృహాలు

- రెసిడెన్షియల్ గురుకులాలలో ప్రతీ విద్యార్థి పై వ్యక్తిగత పర్యవేక్షణ
- దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**సాక్ష్యం న్యూస్ ( ఆగస్ట్ 5) మెదక్ జిల్లా ప్రతినిధి** మంగళవారం వివిధ సంక్షేమ శాఖల అధికారులు ,రెసిడెన్షియల్, గురుకులాల ఆర్సీఓలతో కలెక్టర్ గూగుల్ మీట్ ఏర్పాటుచేసి అధికారులను ఆదేశించారు. పరిశుభ్రమైన తాగునీరు, ఆహార పరిశుభ్రత, ఆరోగ్యకరమైన వంట సంక్షేమ, రెసిడెన్షియల్, గురుకుల పాఠశాల పిల్లల ఆరోగ్య పరిరక్షణ, టాయిలెట్స్ మరమ్మతులు సంబంధిత విషయాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశుద్ధమైన తాగునీరు, ఆహార పరిశుభ్రత, పాఠశాల పరిశుభ్రత , పిల్లల ఆరోగ్య రక్షణ, సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు, పాఠశాలల్లో అవసరమైన చోట మరుగుదొడ్ల నిర్మాణం, మరమత్తులపై నివేదికలు తయారుచేసి అందించాలన్నారు.ఏ ఒక్క విద్యార్థికి ఎలాంటి ఇబ్బంది కలుగకూడదు.విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎక్కడా రాజీ పడవద్దు అన్నారు...విద్యార్థులకు మంచి ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చెయ్యాలి

- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో మాజీ డోర్నకల్ ఎమ్మెల్యే డి. ఎస్. రెడ్యా నాయక్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతు హితం కోసం కట్టిన కాళేశ్వరంపై తప్పుడు మాటలు మాట్లాడటం బంద్ చేయాలన్నారు.రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారని,సకాలంలో కాళేశ్వరం నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అధికారంలో కి వచ్చి బీసీలను మభ్య పెట్టే విధంగా ఢిల్లీ లో ధర్నా లు అంటూ నాటకాలు చేస్తున్నారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించలేక పోతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాల అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చతికిల పడిందన్నారు. గ్రామ పంచాయతీలకు గత ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్ లకు డీజిల్ లేక కలెక్టర్ లు స్వాధీన పరచుకొని దుస్థితికి తీసుకొచ్చారన్నారు. పీసీ గోష్ కమిషన్ను యధాతధంగా ప్రజల ముందు పెట్టకుండా, తమకు అణువుగా మార్చుకున్నామని ప్రభుత్వమే మంత్రివర్గం మొత్తం కూర్చుని ప్రజలకు వివరించడం హాస్యాస్పదంగా ఉంది. ఒకవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు కాళేశ్వరం నీళ్లను విడుదల చేస్తూనే మరోవైపు కాళేశ్వరం పై విషం చిమ్మడం చూస్తుంటే, తల్లిపాలు తాగి రొమ్ము గుద్దడం లెక్కనే కనిపిస్తుంది. కాళేశ్వరం కూలిపోయింది. అని రేవంత్ రెడ్డి అనటం చూస్తుంటే ఒకే అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజం చెయ్యాలని పన్నిన తన కుటిల నీతి కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. రెండేళ్లయిన ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న చిల్లర డ్రామా ఇది. కాళేశ్వరం నిండుకుండలా త్రాగునీరు అందిస్తూ... తెలంగాణ పంట పొలాలకు సాగునీరు అందిస్తుంటే.. మరోవైపు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కాళేశ్వరం కూలిపోయింది. అనటం వారి అజ్ఞానానికి అద్దం పడుతుంది.కమిషన్ ముందు ఎదుట హాజరవ్వటమే నేరాన్ని అంగీకరించడం అవుతుందని ముఖ్యమంత్రి స్థానంలో ఉండే కనీస అవగాహన లేకుండా మాట్లాడటం తెలంగాణ ప్రజల పరువు తీస్తుంది.16 నెలలు కాలయాపన చేసి 20 నెలలో ప్రెస్ మీట్ నిర్వహించి ఐదు ఏళ్ల తర్వాత ఎన్నికల ముందు కుప్పిగంతులు వేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినట్టుంది. విచారణ పూర్తికాకముందుకే కమిటీ ఇచ్చిన నివేదిక సారాంశం తెలియక ముందే కాళేశ్వరం కూలిపోయిందని, కాళేశ్వరం కూలేశ్వరం అయ్యిందని కామెంట్లు చేసిన వ్యక్తిని కుర్చీలో కూర్చోబెట్టి న్యాయం చెప్పమంటే తీర్పు ఏమొస్తుందో సమాజానికి తెలియనిది కాస్థానిక సంస్థల ఎన్నికలు ఎదుర్కొనే దమ్ములేక, ఇచ్చిన హామీల పై ప్రజలకు ఏం సమాధానం చెప్పాలో తెలియక పూటకో వేషం కడుతూ, రోజుకో మాట మారుస్తూ రాజకీయ ప్రకటనలతో కాల వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో 3 ఏళ్లలో తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ లోలాగే భూస్థాపితం అవ్వడం ఖాయం.తెలంగాణ కు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కెసిఆర్ అయితే తెలంగాణలో మొదటి చివరి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ కొడతారు.జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులను మభ్య పెట్టి చేతులెత్తేసిందన్నారు. రైతులకు 100% రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక చేతులు కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళకు 2500 ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇచ్చిన దిక్కులేదు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, మాజీ వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి,మాజీ జిల్లా కో ఆప్షన్ ఆయూబ్,బీఆర్ఎస్ నాయకులు తేజావత్ రవీందర్, వారి నాయక్, కాలం నాయక్,దిగజర్ల ముఖేష్, పేపర్ శీను, తుమ్మ సత్యం, తదితరులున్నారు

### మున్నూరుకాపు సంఘం తెలంగాణ
## గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడుగా గర్న మోహన్ పటేల్



**సికింద్రాబాద్, ఆగస్టు 5 (సాక్ష్యం)** మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశం నగరంలోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు వనవల ప్రవీణ్ కుమార్ పటేల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులుగా సికింద్రాబాద్ లాల పేటకు చెందిన గర్న మోహన్ పటేల్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్, మున్నూరు కాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాదా క్రాంతి పటేల్,మున్నూరు కాపు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి అనిల్ పటేల్, మున్నూరుకాపు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామల లవ కుమార్ పటేల్. మున్నూరు కాపు యువత గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మామిడి బాలకృష్ణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల నుంచి వినతులను
## స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీకొండా మురళీ



**హనుమకొండ ,ఆగస్టు5(సాక్ష్యం న్యూస్ ) :** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరుసగా రెండవ రోజు హనుమకొండ రామ్ నగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు రాంనగర్ లోని తమ నివాసానికి చేరుకుని తమ సమస్యలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళికి విన్నవించారు. వారి సాధకబాధకాలను కొండా మురళీ సహృదయంతో విని సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడనని కొండా మురళి వారికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేని పక్షంలో తనకు తెలియజేయాలని వారికి సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కొండా మురళి స్పష్టం చేశారు.

### మరిపెడ ప్రభుత్వ ఆస్పత్రిలో
## మెడిసిన్ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు




**మహబూబాబాద్ జిల్లాప్రతినిధి ఆగస్టు 5 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం రోగులతో కిటకిటలాడే ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు అందించేందుకు సరిపడా మెడిసిన్, ఇంజెక్షన్లు, లేక మరిపెడ మండలం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎమర్జెన్సీ సమయంలో వచ్చే పేషంట్లను సరైన ఇంజక్షన్స్, మెడిసిన్స్ లేకపోవడంతో వరంగల్ ఎంజీఎం, మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి వెళు _న్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వహాస్పిటల్ లో మెడిసిన్స్, ఇంజక్షన్లు పూర్తిస్థాయిలో ఉండే విధంగా చూసుకోవాలని మరిపెడ మండల ప్రజలు కోరుకుంటున్నారు.

**పూర్తి వివరాలతో త్వరలో**

## వినియోగదారులకు నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించాలి

- అదనపు చార్జీలు వసూలు చేస్తే శాఖపరమైన చర్యలు - అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె అనిల్ కుమార్







**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 5 (సాక్ష్యం న్యూస్)** కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండే మీసేవ సర్వీసెస్ అందించాలని, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె.అనిల్ కుమార్ అన్నారు, వినియోగదారుల నుంచి అదనపు రుసుము వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, సర్టిఫికెట్స్ అప్లై చేసేటప్పుడు అప్లోడింగ్ డాక్యుమెంట్స్ అడిగినప్పుడు దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ మాత్రమే అప్లోడ్ చేయాలని మీసేవ నిర్వాహకులకు సూచించడం జరిగింది. తప్పుడు డాక్యుమెంట్లకు అప్లోడ్ చేసినట్లయితే లేదా ఎంప్టీ పిడిఎఫ్ అప్లోడ్ చేసిన లేదా ఏదైనా డాక్యుమెంట్ ని మార్ఫింగ్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీ సేవకు వచ్చే దరఖాస్తుదారులతో క్రమశిక్షణతో మాట్లాడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్,సూచించారు. అనాథరైజ్ లొకేషన్స్ లో మీసేవ నిర్వహించినట్లయితే అట్టి మీసే వాళ్లను క్యాన్సిలేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఈ డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, రఘుపతి, రాకేష్ శర్మ, అశోక్ కుమార్, అన్ని మండలాల మీసేవ కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

## రైతు మహాధర్నాను విజయవంతం చేయండి

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపురం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**మెదక్ ఆగస్టు 5 (సాక్ష్యం న్యూస్)** ఈనెల 7న మెదక్ కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద రైతు మహాధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్టు జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు , సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరుకానున్నారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించే స్థలాన్ని మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే. సునీత లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు హేమలత శేఖర్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ రుణమాఫీ చేయలేదు, సన్న వడ్లకు బోనస్ ఇవ్వలేదు, రైతు భరోసాను రైతులకు ఇంకా పూర్తి చేయలేదు,దీనికి నిరసనగా రైతులతో కలిసి రైతు మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కావున జిల్లాలో రుణమాఫీ కానటువంటి రైతులందరూ ఈ ధర్నా లో పాల్గొని ప్రభుత్వానికి తమ డిమాండ్ తెలియజేయాలని అన్నారు. రైతు మహా ధర్నా లో మెదక్ జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు తమ గ్రామాలలో, పట్టణాల్లో రుణమాఫీ కానీ రైతులను తీసుకొనివచ్చి రైతు మహా ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ కౌన్సిలర్ లు ఆర్కే శ్రీనివాస్,జయరాజు, శంకరంపేట ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లూరి. రాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, నాయకులు ప్రభురెడ్డి, ఏనుగులరాజు, కండెల.సాయిలు, శంకర్, జుబర్ అహ్మద్, మోహన్ నాయక్, నగేష్, పోచయ్య,రవి కిరణ్, భువన్ తదితరులు ఉన్నారు.

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్
## ఖాతాదారులకు అవగాహన సదస్సు



**చిన్నకోడూరు ఆగస్టు 5 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నకోడూరు మండలం కస్తూరి పల్లి గ్రామంలో మంగళవారం రోజున తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు బ్యాంకుకు సంబంధించిన వివిధ రకాల పాలసీలు, క్రాప్ లోన్ల ఆవశ్యకతను రైతులకు, ఖాతాదారులకు వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అకౌంట్ తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు అర్హులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మిత్ర మనోజ్ కుమార్, ప్రవీణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కొత్తరాతి యుగం నాటి పనిముట్లు



**నంగునూరు ఆగస్టు 5 (సాక్ష్యం న్యూస్)** నంగునూరు మండలంలోని నర్మెట్టలోని పాటిగడ్డ మీద మంగళవారం కొత్త రాతి యుగం నాటి పనిముట్టును ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు, నంగునూరుకు చెందిన కొలిపాక శ్రీనివాస్ గుర్తించారు. పాటి గడ్డ మీద పరిశీలిస్తున్న సమయంలో ఈపనిముట్టు లభించిందని శ్రీనివాస్ తెలిపారు. ఈ పనిముట్టు గుండ్రగా ఉండి మధ్యలో రంధ్రం ఉందన్నారు. ఈ పనిముట్టును కంకణ శిల అంటారని చెప్పారు. ఈ పనిముట్టు ద్విభుజాకారంలో ఉండి 7 సెం.మీ.ల ఎత్తు, 5 సెం.మీ.ల వెడల్పు, 4 సెం.మీ. మందం కల్గి మధ్యలో రంధ్రం కల్గి ఉన్నదని చెప్పారు. కింది వైపు నూరిన ఆనవాళ్లు ఉంటే అది రాతి గొడ్డలి అని పిలుస్తారని తెలిపారు. రంధ్రం మధ్యలో కట్టెను అమర్చి గొడ్డలిగా పూర్వ మానవులు వాడుకునే వారని తెలిపారు. ఈ పని ముత్తులు అలాంటిది ఏం లేకపోవడం వల్ల దీనిని ఆ కాలంలో బరువులు తూయడానికి ఉపయోగించారని చెప్పవచ్చు అన్నారు. ఈ పని ముట్టు కొత్త రాతి యుగం చివరి దశ కాలం క్రీస్తు పూర్వం 2500 నాటిది అయి ఉంటుందని తెలిపారు. దీని వయసు సుమారు 4,500 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు.



# భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ లో పలు రికార్డులు నమోదు

ఇది సాధారణ టెస్టు సిరీస్ కాదు. ఇటీవల కాలంలో జరిగిన ఆల్ టైమ్ బెస్ట్ సిరీస్‌లలో అండర్సన్- తెండుల్కర్ ట్రోఫీ టాప్ లిస్టులో ఉంటుందని చెప్పవచ్చు. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు జరిగిన 854 టెస్టు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. అందులో కేవలం రెండు సందర్భాల్లోనే 7,000o పరుగులు నమోదయ్యాయి. ఈ రెండింటిలో తాజా అండర్సన్-తెండుల్కర్ ట్రోఫీ ఒకటి. 1993లో జరిగిన యాషెస్ సిరీస్ (6 మ్యాచ్‌లు, 7,221 పరుగులు) తర్వాత, ఇప్పుడు ఇంగ్లాండ్- భారత్ 2025 (5 టెస్టులు, 7,187 పరుగులు) సిరీస్ ఈ ఘనతను సాధించింది.సిరీస్‌లో మొత్తం 7,187 పరుగులు నమోదు కావడం చరిత్రలోనే రెండోసారి. ఓ వైపు ఇంగ్లాండ్ బ్యాటర్లు, మరోవైపు భారత యువ బ్యాటర్ల అద్భుత ప్రదర్శనతో అభిమానులకు ఎన్నో ఆహ్లాదకరమైన క్షణాలు దక్కాయి. మొత్తం 19 సెంచరీలు, 470 బౌండరీలు కేవలం ఇండియా ఆటగాళ్లవే కావడం, రెండు దేశాల కలిపి పరుగుల వరదలో కొత్త అధ్యాయం మొదలైంది. ఈ సిరీస్‌ని టెస్ట్ క్రికెట్ అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేరు.భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సిరీస్‌లో మొత్తం 754 పరుగులు చేసి, గ్రాహమ్ గూచ్ (752 %-% 1990) రికార్డును అధిగమించాడు. ఇండియా తరఫున టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా గిల్ రికార్డును నెలకొల్పాడు. అంతే కాదు, సిరీస్‌లో నాలుగు సెంచరీలు బాదడం ద్వారా డాన్ బ్రాడ్‌మన్, కోహ్లీ, గావస్కర్ లాంటి దిగ్గజాల సరసన నిలిచాడు. ఇంగ్లాండ్ తరఫున జో రూట్ తన 13వ సెంచరీని భారత్‌పై నమోదు చేసి, ఒకే జట్టుపై అత్యధిక సెంచరీలు చేసిన ఇంగ్లాండ్ బ్యాటర్‌గా చరిత్రలో నిలిచారు. అలాగే సొంత గడ్డపై భారత్‌పై 2,000 పరుగుల మైలురాయిని దాటిన రెండో ఆటగాడిగా డాన్ బ్రాడ్‌మన్ తరువాత రూట్ నిలిచారు. మరోవైపు జడేజా ఈ సిరీస్‌లో ఆరు హాఫ్ సెంచరీలు బాది కొత్త రికార్డు నెలకొల్పారు.తాజాగా ముగిసిన ఐదో టెస్టులో ఇండియా 6 పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించింది. ఇది భారత టెస్టు చరిత్రలో అత్యంత తక్కువ మార్జిన్ విజయం. చివరి రోజు మ్యాచ్ ఉత్కంఠ కొనసాగింది. 339-6తో బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లాండ్‌ను టీమ్ఇండియా 28 పరుగులిచ్చి చివరి నాలుగు వికెట్లు పడగొట్టి చిరస్మరణీయ విజయం అందుకుంది. 1993లో జరిగిన యాషెస్ సిరీస్‌లో మొత్తం 6 మ్యాచ్‌లలో 7,221 పరుగులు నమోదయ్యాయి. అయితే అది ఆరు టెస్టు మ్యాచ్‌ల సిరీస్. కానీ, ఐదు టెస్టుల సిరీస్ తీసుకున్నట్లైతే మాత్రం ఆ రికార్డ్ బ్రేక్ అయినట్లే. ఈసారి ఇంగ్లాండ్ ఇండియా సిరీస్‌లో 7,187 పరుగులు నమోదు కావడంతో 30 ఏళ్ల రికార్డు పక్కనపడింది.

## బౌలింగ్ లోనే కాదు మాటల్లోనే మనోడు తోపే

భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన ప్రతిష్ఠాత్మక ఆండర్సన్-టెండూల్కర్ టెస్ట్ సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి, టీమిండియాను గెలిపించిన బౌలర్లలో మహ్మద్ సిరాజ్ ముందున్నాడు. అయితే సిరీస్ గెలిచిన ఆనందంలో ఉన్న సిరాజ్‌ను ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు, సిరాజ్ చాలా కూల్‌గా, స్ట్రైట్ ఫార్వార్డ్‌గా సమాధానం ఇచ్చి తన నోరు మూయించాడు. ఓవల్ టెస్టులో ఇంగ్లాండ్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి, సిరీస్‌ను 2-2తో సమం చేసిన తర్వాత, మహ్మద్ సిరాజ్ ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారాడు. ఈ సిరీస్‌లో అద్భుతమైన బౌలింగ్ చేసి, చివరి మ్యాచ్‌లో 5 వికెట్లు తీసి టీమ్ ఇండియాను గెలిపించాడు. మ్యాచ్ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్‌కు వచ్చిన సిరాజ్‌కు ఒక జర్నలిస్ట్ నుండి ఊహించని ప్రశ్న ఎదురైంది.ఈ సిరీస్ గురించి అడిగితే బాగుండేది కానీ, జర్నలిస్ట్ మాత్రం గతంలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ గురించి అడిగాడు. ఆ ప్రశ్న విన్న సిరాజ్ నవ్వుతూ చాలా ప్రశాంతంగా.. "సార్, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కూడా నేను 20 వికెట్లు తీశాను. ఆ సిరీస్‌లో జస్సీ భాయ్ అద్భుతంగా బౌలింగ్ చేస్తుంటే, నా పని తనకు సహకారం అందించడమే" అని చెప్పాడు. సిరాజ్ ఇచ్చిన ఈ కౌంటర్ జవాబుతో ఆ జర్నలిస్ట్ ఒక్కసారిగా సైలెంట్ అయిపోయాడు. ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో సిరాజ్ అభిమానులు అతడి తెలివైన సమాధానానికి ఫిదా అయ్యారు. ఓవల్ టెస్టులో ఐదు వికెట్లు తీసిన సిరాజ్, ఈ సిరీస్‌లో మొత్తం 23 వికెట్లు పడగొట్టి, సరికొత్త రికార్డును సృష్టించాడు. విదేశీ గడ్డపై ఒక టెస్ట్ సిరీస్‌లో 20 కన్నా ఎక్కువ వికెట్లు తీసిన మూడవ భారత బౌలర్‌గా నిలిచాడు. అంతకుముందు ఈ ఘనత కపిల్ దేవ్, జస్ప్రీత్ బుమ్రా మాత్రమే సాధించారు. సిరాజ్ అంకితభావం, కష్టపడే తత్వాన్ని చూసి మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ చాలా సార్లు మెచ్చుకున్నారు. టీమ్ కోసం సిరాజ్ తన సర్వస్వాన్ని పణంగా పెడతాడని కోహ్లీ ఇప్పటికే చాలా సందర్భాల్లో చెప్పారు. ఈ సిరీస్‌లో సిరాజ్ చేసిన ప్రదర్శన కోహ్లీ మాటలను నిజం చేసింది.ఓవల్ టెస్ట్ చివరి రోజు, ఇంగ్లాండ్ గెలవడానికి కేవలం 6 పరుగులు కావాల్సిన సమయంలో, సిరాజ్ గస్ అట్కిన్సన్‌ను క్లీన్ బౌల్డ్ చేసి భారత్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. అంతకుముందు నాలుగో రోజు క్యాచ్ మిస్ చేసినందుకు విమర్శలు ఎదుర్కొన్న సిరాజ్, ఈ బౌలింగ్‌తో తనపై వచ్చిన విమర్శలన్నింటికీ సమాధానం ఇచ్చాడు. చివరి సెషన్‌లో సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ కలిసి ఇంగ్లాండ్ బ్యాటింగ్‌ను కూల్చి, మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పారు.



# సిరాజ్ టీమిండియా మెక్‌గ్రాత్

### వెంకటపతి రాజు ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌పై మాజీ క్రికెటర్, తెలుగు తేజం వెంకటపతి రాజు ప్రశంసల జల్లు కురిపించారు. ఇంగ్లండ్ గడ్డపై సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబర్చాడని కొనియాడారు. సిరాజ్‌ను మెక్‌గ్రాత్‌తో పోలుస్తూ సునీల్ గవాస్కర్ ప్రశంసించాడని గుర్తు చేశారు. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన పోరులో పడిలేచిన టీమిండియా 6 పరుగుల తేడాతో గెలుపొందింది. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ 247 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించింది. ఈ విజయంపై మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన వెంకటపతి రాజు.. సిరాజ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'మహ్మద్ సిరాజ్ అద్భుతంగా ఆడాడు. ఈ సిరీస్‌లో ఐదు టెస్ట్ మ్యాచ్‌లూ ఆడిన ఏకైక పేసర్ అతనే. ఇది చాలా గొప్ప విషయం. సునీల్ గవాస్కర్ కూడా అతన్ని కొనియాడారు. సిరాజ్‌ను గ్లెన్ మెక్‌గ్రాత్‌తో పోల్చారు. ఇది సిరాజ్ సామర్థ్యాన్ని తెలియజేస్తోంది. కీలక సమయాల్లో అతను పట్టుదలతో బౌలింగ్ చేశాడు. ఇది అంత సులువు కాదు. ఎంత పెద్ద సవాల్ ఎదురైతే.. సిరాజ్ అంత బాగా రాణిస్తాడు.హ్యారీ బ్రూక్ క్యాచ్ చేజార్చిన తర్వాత.. సిరాజ్ పుంజుకున్న తీరు అద్భుతం. అతను చేసిన పోరాటం ప్రశంసనీయం. నిలకడగా బౌలింగ్ చేయడం అంత సులువు కాదు. మిగతా బౌలర్లంతా మధ్య మధ్యలో బౌలింగ్ చేశారు, కానీ సిరాజ్ ఆఖరి వరకు నిలకడగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్ కండిషన్స్‌లో ఆడటం బిగ్ ఛాలెంజ్. భారత్ ఇంత బాగా ఆడుతుందని ఎవరూ ఊహించలేదు. కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా బ్యాటింగ్ చేసిన తీరు అద్భుతం.యశస్వి జైస్వాల్ కూడా బాగా ఆడాడు. కానీ ఇంకా కొంచెం పరిణితి చెందాలి. భవిష్యత్తులో అతను చాలా పరుగులు చేస్తాడని భావిస్తున్నా. ఈ సిరీస్‌లో వెనుకంజలో నిలిచినా.. టీమిండియా అద్భుతంగా పుంజుకుంది. ఈ గెలుపుతో టీమిండియాపై అంచనాలు పెరిగాయి.'అని వెంకటపతి రాజు చెప్పుకొచ్చారు.



# శార్దూల్ టెస్ట్ కెరీర్ ముగిసినట్లేనా?

**ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన 5 మ్యాచ్‌ల ఉత్కంఠభరితమైన టెస్ట్ సిరీస్ ఎట్టకేలకు ముగిసింది. ఐదు మ్యాచ్‌లు అంటే అన్ని టెస్ట్‌లు ఐదవ రోజున ముగిశాయి. ఇటీవలి సంవత్సరాలలో ఇది అత్యుత్తమ సిరీస్. సోమవారం (ఆగస్టు 4) ఓవల్‌లో జరిగిన ఐదవ టెస్ట్ చివరి రోజున భారత్ ఉత్కంఠభరితమైన విజయాన్ని సాధించింది. ఈ విధంగా, సిరీస్‌ను 2-2తో డ్రాగా ముగించింది. ఇందులో చాలా మంది ఆటగాళ్ళు బాగా రాణించారు. అయితే కొంతమందికి ఈ పర్యటన నిరాశపరిచింది.**

ఇంగ్లాండ్ లేదా ఆస్ట్రేలియా పర్యటన టీం ఇండియాలోని కొంతమంది ఆటగాళ్లకు ఎల్లప్పుడూ మంచిది కాదు. ఇది వారి కెరీర్‌పై నీలిమేఘంలా మారింది. అక్కడ నిరాశపరిచే ప్రదర్శన తర్వాతే వారి కెరీర్ ముగుస్తుంది. ఇది చాలా మంది కీలక ఆటగాళ్లతో జరిగింది. రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్, ఆర్పి సింగ్, రవిచంద్రన్ అశ్విన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి పెద్ద ఆటగాళ్ళు ఇంగ్లాండ్ లేదా ఆస్ట్రేలియాలో తమ చివరి టెస్ట్ మ్యాచ్ ఆడారు. ఇప్పుడు ఇది మళ్ళీ జరగవచ్చు. ఈసారి ఆల్ రౌండర్ కెరీర్ ముగియవచ్చు.ఇక్కడ మనం 33 ఏళ్ల ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ గురించి మాట్లాడుతున్నాం. ఈ పర్యటన అతనికి మరచిపోలేనిది. అతను చివరిసారిగా టీం ఇండియా తరపున ఆడి ఉండవచ్చు. రెండేళ్ల తర్వాత శార్దూల్‌కు టెస్ట్ ఆడే అవకాశం లభించింది. అతను టీం ఇండియా ప్రణాళికలకు దూరంగా ఉన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన తర్వాత, అతను ఇంగ్లాండ్ పర్యటన కోసం జట్టులోకి వచ్చాడు, కానీ అది అతనికి నిరాశపరిచింది.సిరీస్‌లోని మొదటి టెస్ట్‌లో అతనికి అవకాశం లభించింది. లీడ్స్‌లో అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. బ్యాటింగ్‌లో అతను 1, 4 పరుగులు మాత్రమే సాధించాడు. బౌలింగ్‌లో, అతను రెండవ ఇన్నింగ్స్‌లో 2 వికెట్లను సాధించాడు. ఈ దశ శార్దూల్‌కు డు ఆర్ డై పరిస్థితి. లీడ్స్ టెస్ట్ మ్యాచ్ తర్వాత అతన్ని జట్టు నుంచి తొలగించారు. బర్మింగ్‌హామ్, లార్డ్స్‌లో ఆడలేకపోయాడు. అతను మాంచెస్టర్ టెస్ట్‌లో తిరిగి వచ్చాడు. కానీ, ఇది కూడా అతనికి మర్చిపోలేనిది. అతను మొదటి ఇన్నింగ్స్‌లో 41 పరుగులు చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఆ తర్వాత, అతను బౌలింగ్‌లో 55 పరుగులు ఇచ్చాడు. అతను ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు. ఈ విధంగా, రెండు టెస్ట్‌లలో 46 పరుగులు చేయడమే కాకుండా, అతను 2 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. 2018లో భారత్ తరపున శార్దూల్ తన తొలి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత కొన్ని చిరస్మరణీయ మ్యాచ్‌లలో తన వంతు పాత్ర పోషించాడు. 2021-22లో ఇంగ్లాండ్ పర్యటనలో అతను చాలా విజయవంతమయ్యాడు. 3 మ్యాచ్‌ల్లో 2 హాఫ్ సెంచరీల సహాయంతో 122 పరుగులు చేశాడు. దీంతో పాటు, అతను ఏడు వికెట్లు కూడా తీసుకున్నాడు. అంతకుముందు, 2021లో బ్రిస్బేన్‌లో జరిగిన చారిత్రాత్మక విజయంలో శార్దూల్ కీలక పాత్ర పోషించాడు. బౌలింగ్‌లో 3, 4 వికెట్లు పడగొట్టాడు. దీంతో పాటు, బ్యాటింగ్‌లో 67, 2 పరుగుల ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పటివరకు 13 టెస్ట్ మ్యాచ్‌ల్లో 33 వికెట్లు పడగొట్టాడు. ఇది కాకుండా, అతను 377 పరుగులు చేశాడు. శార్దూల్ వయస్సు, ఫామ్‌ను చూస్తే, అతని టెస్ట్ కెరీర్ ఇప్పుడు ముగిసినట్లు అనిపిస్తుంది.



## మెస్సీ భారత్ పర్యటనకు షెడ్యూల్ ఫిక్స్

ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ డిసెంబర్ 12న భారతదేశానికి రానున్నాడు. కోల్‌కతా, అహ్మదాబాద్, ముంబై, న్యూఢిల్లీలలో మెస్సీ సందర్శన జరగనుంది. 2011లో కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో వెనిజులాతో ఫ్రెండ్లీ మ్యాచ్



ఆడిన మెస్సీకి.. 14 ఏళ్ల తర్వాత ఇది రెండోసారి భారత్ లో పర్యటించడం. ప్రస్తుతం 38 ఏళ్ల మెస్సీ అమెరికాలోని మేజర్ లీగ్ సాకర్‌లో ఇంటర్ మయామీ జట్టు తరపున ఆడుతున్నాడు. కోల్‌కతాలో రెండు రోజులు ఉండనున్న మెస్సీ.. అక్కడ డిసెంబర్ 13న %ఎఖ్రా% రోడ్డులో 70 అడుగుల ఎత్తైన తన విగ్రహాన్ని ఆవిష్కరిస్తాడు. అయితే.. ఇది ప్రపంచంలోనే మెస్సీ యొక్క అతి పెద్ద విగ్రహంగా నిలుస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఆ తర్వాత ఈడెన్ గార్డెన్స్‌లో %+హూూ% కన్సర్ట్ తో పాటు సౌరవ్ గంగూలీ, జాన్ అబ్రహం, లియాండర్ పేస్, బైచుంగ్ భూటియా వంటి ప్రముఖులతో కలిసి.. ఏడు మంది ఆటగాళ్లతో కూడిన సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ పాల్గొననున్నాడు. ఇక ఆ తర్వాత అర్జెంటీనా ఆటగాళ్లతో ఒక మాస్టర్ క్లాస్ కూడా జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ కన్సర్ట్ లో పాల్గొని మెస్సీని సన్మానించనున్నారు. కోల్‌కతా తర్వాత అహ్మదాబాద్‌లో అదానీ ఫౌండేషన్ కార్యక్రమంలో పాల్గొననున్న మెస్సీ.. దాని తర్వాత అక్కడి నుండి ముంబైకి వెళ్తాడు. అయితే అక్కడ మెస్సీ క్రికెట్ మ్యాచ్ ఆడడం లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు. డిసెంబర్ 14న ముంబైలోని వాంఖడే స్టేడియంలో %+హూూ% కన్సర్ట్, %+హూూ% కప్ జరుగుతాయి. అక్కడే భారత ఫుట్‌బాల్ జట్టుతో సంభాషించి, మరో సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. చివరగా డిసెంబర్ 15న న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమై.. ఆ తర్వాత అరుణ్ జైట్లీ స్టేడియంలో %+హూూ% కన్సర్ట్ లో పాల్గొంటాడు. ప్రతి నగరంలో మెస్సీ పిల్లలతో మాస్టర్ క్లాస్ నిర్వహిస్తాడు. యువ ఫుట్‌బాల్ ఆటగాళ్లను ప్రోత్సహించడమే ఈ పర్యటన యొక్క ముఖ్య లక్ష్యం. మెస్సీ సోషల్ మీడియాలో అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు.

## ధనశ్రీ వర్మ ప్రశాంతంగా, ఇన్‌డైరెక్ట్‌గా రిప్లై ఇచ్చింది

టీమిండియా లెగ్ స్పిన్నర్ యుజేంద్ర చాహల్‌తో విడాకుల తరువాత కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ దుబాయ్‌కు మకాం మార్చేసింది. చిన్నప్పటి నుంచి



ఎక్కువగా దుబాయ్‌లోనే గడిపిన ధనశ్రీ.. ఇటీవల నగరాన్ని తిరిగి సందర్శించింది. దుబాయ్‌లో విహరిస్తూ.. అక్కడ తీసుకున్న పిక్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఓ జీవితాంతం అనిపించిన ఆ తరువాత మళ్లీ దుబాయ్‌కి తిరిగి వచ్చాను. నేను ఇక్కడే పెరగడంతో నాకు చాలా ముఖ్యమైన జ్ఞాపకాలు ఉన్నాయి. ఈ నగరం ఎంతగా అభివృద్ధి చెందిందో చూడటం నా హృదయాన్ని కదిలించింది. ఈ అందమైన హిందూ ఆలయాన్ని సందర్శించడం సంతోషంగా ఉంది. శాంతియుతంగా, శక్తివంతంగా, సంస్కృతి, సమాజాన్ని స్వీకరించడంలో ఈ నగరం ఎంత దూరం వచ్చిందో గుర్తుచేస్తుంది. వృద్ధి, మూలాలు, పునఃసంయోగానికి కృతజ్ఞతలు.." అంటూ ఆమె రాసుకొచ్చారు. దుబాయ్ వాస్తుశిల్పపరంగానే కాకుండా.. విభిన్న సంస్కృతులు, మత సామరస్యాన్ని స్వీకరించడంలో కూడా ఎలా మారిపోయిందో ఆమె వివరించింది. యుజ్వేంద్ర చాహల్-ధనశ్రీ వర్మ డిసెంబర్ 2020లో వివాహం చేసుకున్నారు. ఏడాదిన్నరపాటు కలిసి ఉన్న ఈ జంట.. ఆ తరువాత విభేదాలు రావడంతో దూరంగా ఉన్నారు. జూన్ 2022 నుంచి ఇద్దరు విడిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరి 5న విడాకుల కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బాంద్రాలోని ముంబై ఫ్యామిలీ కోర్టులో వీరికి విడాకులు మంజూరు చేసింది. ధనశ్రీ వర్మకు చాహల్ 4 కోట్ల రూపాయల కంటే ఎక్కువ భరణం ఇచ్చారని ప్రచారం జరిగింది. చివరి రోజు విడాకుల విచారణ సందర్భంగా చాహల్ "బి యువర్ ఓన్ షుగర్ డాడీ" అని రాసి ఉన్న టీషర్ట్ ధరించి రావడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచి ధనశ్రీ వర్మను సోషల్ మీడియాలో 'షుగర్ డాడీ' అంటూ నెటిజన్లు, చాహల్ అభిమానులు విమర్శిస్తున్నారు. తాజాగా రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో చాహల్ కామెంట్స్ చేసిన కాసేపటికే.. ధనశ్రీ ఇన్‌స్టాగ్రామ్‌లో పిక్స్‌ను షేర్ చేసింది. వివాదం సృష్టించే ఉద్దేశం తనకు లేదని చెప్పిన చాహల్.. ఇన్‌డైరెక్ట్‌గా ధనశ్రీ వైపు జరిగిన తప్పు కారణంగానే విడాకులు తీసుకున్నట్లు చెప్పాడు. మొదట్లో తాను స్పందించకూడదని అని అనుకున్నానని.. ఇప్పుడు ఇతరుల అభిప్రాయాలను పట్టించుకోకుండా వదిలేయాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. తాను ఎవరినీ అవమానించలేదని.. సందేశాన్ని మాత్రమే తెలియజేయాలని అనుకున్నానని చెప్పుకొచ్చాడు. చాహల్ ఈ కామెంట్స్ చేసిన తరువాత ధనశ్రీ ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశాంతమైన, ఆధ్యాత్మిక పోస్ట్‌ను షేర్ చేసింది. చాహల్ ఎలాంటి కామెంట్స్ చేసినా.. తాను ప్రశాంతంగా ఉంటానని ఆమె ఇన్‌డైరెక్ట్‌గా రిప్లై ఇచ్చిందంటూ నెటిజన్లు అంటున్నారు.

## 'సట్టముం నీతియుం' సిరీస్‌కు ఇంత పెద్ద విజయాన్ని అందించిన చేసిన తెలుగు ప్రేక్షకులకు థాంక్స్..

### సక్సెస్ మీట్‌లో నిర్మాత శశికళ ప్రభాకరణ్

**భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ OTT ప్లాట్‌ఫారమ్ అయిన ZEE5 2025లో మరో సూపర్‌హిట్ ప్రీమియర్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. సంక్రాంతికి వస్తున్నం, రాబిన్‌హుడ్, భైరవం వంటి వరుస తెలుగు సూపర్‌హిట్‌లను అందించిన తర్వాత ZEE5 తెలుగు ఇప్పుడు మరో అద్భుతమైన సిరీస్‌ను అందించింది. శరవణన్ ప్రధాన పాత్రలో నటించిన 'సట్టముం నీతియుం' సిరీస్‌ను ZEE5 తెలుగు ప్రేక్షకులకు అందించింది.**

18 క్రియేటర్స్ బ్యానర్ మీద



ఈ సిరీస్‌ను శశికళ ప్రభాకరణ్ నిర్మించారు. షో రన్నర్‌గా సూర్య ప్రతాప్. ఎస్ వ్యవహరించారు. బాలాజీ సెల్వరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సిరీస్ తెలుగులో రీసెంట్‌గా స్ట్రీమింగ్ అయి మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలో 'సట్టముమ్ నీతియుమ్' సక్సెస్ మీట్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు.

శశికళ మాట్లాడుతూ .. 'నిర్మాతగా ఇలా స్టేజ్ మీద మాట్లాడుతుండటం కొత్తగా ఉంది. యాంకర్‌గా ఎన్నో సార్లు మైక్ పట్టుకున్నా కూడా ఈ రోజు ఇలా కొత్తగా అనిపిస్తోంది. ఇదంతా కూడా నా భర్త ప్రభాకరణ్ వల్లే సాధ్యమైంది. ఈ సిరీస్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ సిరీస్‌ను ఇంత గ్రాండ్ సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్. తెలుగులోనూ ఈ సిరీస్ అద్భుతంగా దూసుకుపోతోంది. ఈ సిరీస్‌కు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. బాలాజీ గారు ఈ సిరీస్‌ను కేవలం 13 రోజుల్లోనే పూర్తి చేశారు. ఆయన వల్లే ఈ సిరీస్ ఇంత అద్భుతంగా వచ్చింది. ఆర్ట్ డైరెక్టర్ భావన మాకు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. శరవణన్ సర్ ఈ సిరీస్‌కు బ్యాక్ బోన్‌లా నిల్చున్నారు. నమ్రత ప్రస్తుతం చాలా బిజీగా మారిపోయారు. ఈ సిరీస్‌లో అందరూ అద్భుతంగా నటించారు. నా భర్త ప్రభాకరణ్‌కు సిరీస్‌లు, సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉంటుంది. ఆయనకు ఈ ప్రాజెక్ట్ చాలా ప్రత్యేకం. ఈ సిరీస్ కోసం ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. ఇంత పెద్ద సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు.

బాలాజీ సెల్వరాజ్ మాట్లాడుతూ .. 'నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన నా నిర్మాతలు, ZEE5 టీంకు థాంక్స్. నా ఫస్ట్ హీరో శరవణన్ సర్. ఈ సిరీస్‌లో పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరూ ఈ సిరీస్‌ను చూసి ఎంజాయ్ చేస్తున్నారు. అన్ని భాషల్లో మంచి రెస్పాన్స్ వస్తుండటం ఆనందంగా ఉంది' అని అన్నారు.

ZEE5 Tamil and Malayalam బిజినెస్ సౌత్ హెడ్ and South Marketing Head లాయిడ్ జేవియర్ మాట్లాడుతూ .. 'మమ్మల్ని మీడియా ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉంటుంది. సట్టముం నీతియుం బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. పది రోజుల్లోనే వంద మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్‌ను దాటేసింది. 13 రోజుల్లోనే ఇంత మంచి సిరీస్‌ను తెరకెక్కించడం మామూలు విషయం కాదు. పబ్లిక్ డిమాండ్ వల్లే ఈ సిరీస్‌ను ఇతర భాషల్లోకి డబ్ చేశాం. ప్రస్తుతం తెలుగులోనూ ఈ సిరీస్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కి థాంక్స్' అని అన్నారు. నటుడు శరవణన్ మాట్లాడుతూ .. 'తమిళంలో ఈ 'సట్టముం నీతియుం' సిరీస్ బ్లాక్ బస్టర్ అయింది. తెలుగులోనూ అంతే రెస్పాన్స్ వస్తోంది. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు. ప్రభాకరణ్ మాట్లాడుతూ ..''సట్టముం నీతియుం' సిరీస్‌ను ఆడియెన్స్ బ్లాక్ బస్టర్ చేశారు. మమ్మల్ని నమ్మిన ZEE5 టీంకు థాంక్స్. బాలాజీ సెల్వరాజ్ ఈ సిరీస్‌ను అతి తక్కువ రోజుల్లో పూర్తి చేశారు. ఏజీఆర్ సర్‌కి ఫస్ట్ ప్రివ్యూ వేసి చూపించాం. అందరూ సిరీస్‌ను ఆదరిస్తున్నారు. తెలుగులో మా సిరీస్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్' అని అన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి గారి పుట్టిన రోజు సందర్భంగా ఆగస్ట్ 22న మా 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రాన్ని విడుదల చేస్తుండటం ఆనందంగా ఉంది

### రిలీజ్ డేట్ ప్రెస్ మీట్‌లో ప్రముఖ నటుడు సత్య రాజ్

స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మిస్తున్న చిత్రం 'త్రిబాణధారి



బార్బరిక్'. ఈ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. పాన్ ఇండియన్ యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రంలో వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రధాన పాత్రల్ని పోషించారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈ క్రమంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో..

సత్య రాజ్ మాట్లాడుతూ .. ''త్రిబాణధారి బార్బరిక్' సినిమాలో పని చేసినందుకు ఆనందంగా ఉంది. మేమంతా కూడా మాదే మెయిన్ పాత్ర అని చెప్పుకోవచ్చు. కానీ ఇందులో కథే మెయిన్ హీరో. డైరెక్టర్ మోహన్, నిర్మాత విజయ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్ వీళ్లే అసలైన బాణాలు. ఈశ్వర్ గారు నాతో డ్యాన్స్ చేయించారు. రమేష్ గారు మా అందరినీ అద్భుతంగా చూపించారు. డబ్బింగ్ చెప్పేటప్పుడు ఇతర సీన్లను కూడా అడిగి చూశాను. కెమెరా యాంగిల్‌తోనే సస్పెన్స్‌ను క్రియేట్ చేశారు. అలా దర్శకుడు, కెమెరామెన్ కలిసి అద్భుతం చేశారు. 70 ఏళ్లు దాటినా కూడా నేను కొత్త కొత్త పాత్రల్ని చేయాలని అనుకుంటున్నాను. రెగ్యులర్ పాత్రల్ని కాకుండా 'బార్బరిక్' లాంటి కొత్త పాత్రల్ని మరిన్ని చేయాలని అనుకుంటున్నాను. నా డియర్ ఫ్రెండ్ మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఆగస్ట్ 22న ఈ చిత్రం విడుదల కాబోతోంది. చిరంజీవి గారు కంప్లీట్ యాక్టర్. ఆయన గొప్ప నటుడు, డ్యాన్సర్, అద్భుతమైన వ్యక్తి. మా మూవీ ఆయన పుట్టిన రోజున రిలీజ్ అవుతుండటం ఆనందంగా ఉంది' అని అన్నారు.

ఉదయ భాను మాట్లాడుతూ .. 'నేనేమీ సినిమాలకు దూరంగా ఉండలేదు. నాకు నచ్చిన పాత్రలు వస్తేనే నటిస్తున్నాను. ఆర్టిస్టులకు ఉండే ఆకలిని తీర్చే పాత్రలో ప్రస్తుతం నటించాను. 'బార్బరిక్' చిత్రంలో ఓ ఛాలెంజింగ్ పాత్రను మోహన్ గారు నాకు ఇచ్చారు. ప్రతీ పాత్రను నేను ప్రాణం పెట్టి పోషిస్తాను. నాకు రాజేష్ మంచి స్నేహితుడు. ఆయన ఏ ప్రాజెక్ట్ చేస్తున్నా కూడా నన్ను కన్విన్స్ చేస్తుంటారు. మోహన్ గారు నెరేట్ చేసినప్పుడు ఆ కథ, ప్రతీ సీన్ నా కంటికి కనిపించింది. మన భాషలో ఇలాంటి చిత్రాలెందుకు రావు? అని అంతా అంటుంటారు. అలాంటి వారిని ఆశ్చర్యపరిచేలా మా చిత్రం ఉంటుంది. విజయ్ పాల్ గారు చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్. ఇలాంటి నిర్మాతలకు సక్సెస్ వస్తే ఇంకెంతో మందిని పైకి తీసుకు వస్తారు. వశిష్ట చాలా మంచి వ్యక్తి. క్రాంతి ఎనర్జీ నెక్స్ట్ లెవెల్లో ఉంటుంది. సాంచీ, మేఘన అందరం కలిసి ఎంతో సరదాగా షూటింగ్ చేశాం. రమేష్ గారు మా అందరినీ చక్కగా చూపించారు. ఈ చిత్రం అందరికీ కన్నుల పండువగా ఉంటుంది. అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు.

వశిష్ట ఎన్ సింహా మాట్లాడుతూ .. ''త్రిబాణధారి బార్బరిక్' నాకెంతో ప్రత్యేకం. మోహన్ గారు చెప్పిన కథ విన్నప్పుడే టైటిల్ చాలా కొత్తగా అనిపించింది. కథ, స్క్రీన్ ప్లే చాలా బాగా అనిపించింది. ఇది చిన్న సినిమా అని మోహన్ నాకు ఓ కథ చెప్పారు. కానీ సెట్ మీదకు వచ్చిన తరువాత ఇది చిన్న సినిమా కాదని నాకు అర్థమైంది. ఇంత మంచి చిత్రాన్ని ఇచ్చిన మోహన్ గారికి థాంక్స్. ఇలాంటి చిత్రాలు అరుదుగా వస్తుంటాయి. నన్ను ఈ మూవీలో చాలా కొత్తగా చూపించారు. ఇందులో ప్రతీ పాత్ర అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది. విజయ్ చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్. సత్య రాజ్ గారితో పని చేయడం ఆనందంగా ఉంది. ఉదయ భాను గారి ఆరా నెక్స్ట్ లెవెల్. క్రాంతి, సాంచీ, మేఘన, కార్తికేయ అందరూ అద్భుతంగా నటించారు. ఈశ్వర్ కొరియోగ్రఫీ చాలా కొత్తగా ఉంటుంది. కెమెరామెన్ రమేష్ గారు పని రాక్షసులు. నేను చిరంజీవి గారి అభిమానిని. ఆయన బర్త్ డే సందర్భంగా ఆగస్ట్ 22న ఈ చిత్రం విడుదల కాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. సత్య రాజ్ గారితో పని చేయడం మా అదృష్టం. ఆయన ఎంతో ఒదిగి ఉంటారు. ఆయన్నుంచి మేమంతా ఎంతో నేర్చుకున్నాం.

ప్రొడ్యూసర్ విజయ్ పాల్ రెడ్డి అడిదెల మాట్లాడుతూ .. 'మా 'బార్బరిక్' చిత్రం ఆగస్ట్ 22న రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి. మా మూవీ నుంచి వచ్చిన పాటలు, టీజర్, ట్రైలర్ మీకు నచ్చితేనే సపోర్ట్ చేయండి' అని అన్నారు.

దర్శకుడు మోహన్ శ్రీవత్స మాట్లాడుతూ .. 'కెమెరా అనే అస్త్రం ఉన్న మీడియానే మా చిత్రాన్ని ఆడియెన్స్ వరకు తీసుకెళ్లాలి. అందుకే మాకు మీడియానే 'బార్బరిక్'. 'నీ వల్లే నీ వల్లే' అనే పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. అదే మొదటి బాణం. 'అనగా అనగా' అనే పాట రెండో బాణం. 'ఇస్కితడి ఉస్కితడి' అంటూ మూడో బాణాన్ని వదిలాం. విజయ్ పాల్ రెడ్డి గారు క్లారిటీతో డబ్బులు పెట్టారు. కమిట్మెంట్‌తో నేను ఈ మూవీని చేశాను. క్లారిటీ, కమిట్మెంట్, కంటెంట్ ఉన్న చిత్రమిది. మా బాస్ మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఆగస్ట్ 22న మా చిత్రాన్ని రిలీజ్ చేయబోతోన్నాం. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

క్రాంతి కిరణ్ మాట్లాడుతూ .. ''బార్బరిక్' చిత్రంలో నేను దేవ్ అనే ఓ ముఖ్యమైన పాత్రను పోషించాను. ఈ మూవీని మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఆగస్ట్ 22న రిలీజ్ కాబోతోంది. ఇదే మాకు పర్ఫెక్ట్ డేట్ అని అనిపించింది. ఇప్పటికే ఈ మూవీని చూశాను. మంచి కథ, మంచి కంటెంట్, ఎమోషన్ అన్నీ కూడా మా చిత్రంలో ఉన్నాయి. ఫస్ట్ సీన్ నుంచి ఎండింగ్ వరకు సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెడుతుంది' అని అన్నారు.

సాంచీ రాయ్ మాట్లాడుతూ .. 'మా బార్బరిక్ చిత్రం ఆగస్ట్ 22న విడుదల కాబోతోంది. ఇది నాకెంతో ప్రత్యేకమైన చిత్రం. ఈ మూవీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

చైల్డ్ ఆర్టిస్ట్ కార్తికేయ మాట్లాడుతూ .. 'మా 'బార్బరిక్' చిత్రంలో నేను ప్రదీప్ అనే ఓ ఇంపార్టెంట్ పాత్రలో పోషించాను. ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ఆగస్ట్ 22న మా మూవీ రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

చైల్డ్ ఆర్టిస్ట్ మేఘన మాట్లాడుతూ .. 'నేను నటించిన 'బార్బరిక్' చిత్రం మన బాస్ మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఆగస్ట్ 22న రిలీజ్ కాబోతోంది. అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు.

కెమెరామెన్ కుశేందర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ .. 'నేను బాహుబలికి పని చేశాను. ఆ టైంలో సత్య రాజ్ గారితో పరిచయం ఏర్పడింది. నేను పొలిమేర, రజాకార్ వంటి చిత్రాలు చేశాను. ఆ తరువాత మోహన్ నా దగ్గరకు వచ్చి ఈ కథ చెప్పారు. బార్బరిక్ అని చెప్పడంతో ఆశ్చర్య పోయాను. ఇది చాలా కొత్త పాయింట్. ఇలాంటి ఓ సినిమాను నిర్మించడం అంటే మామూలు విషయం కాదు. విజయ్ పాల్ ఈ సినిమాను అద్భుతంగా నిర్మించారు. ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ఆగస్ట్ 22న రాబోతోన్న చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్ మాట్లాడుతూ .. 'మా టీజర్‌ను అందరూ ఆదరించారు.
ఇప్పుడు రిలీజ్ డేట్‌ను ప్రకటించాం. మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే అని ఆ డేట్ అందరికీ గుర్తుంటుందని ఆగస్ట్ 22న విడుదల చేయబోతోన్నాం. ఇది కంటెంట్ బేస్డ్ మూవీ. కంటెంట్ ఉన్న సినిమాల్ని చూడాలని అనుకుంటే మా చిత్రాన్ని చూడండి' అని అన్నారు. కొరియోగ్రాఫర్ ఈశ్వర్ మాట్లాడుతూ .. 'నేను ఈ చిత్రంలో అన్ని పాటల్ని కంపోజ్ చేశాను. గతంలో ఉదయభాను గారు హోస్ట్ చేసిన షోలో కంటెస్టెంట్‌గా చేశాను. ఇప్పుడు ఆమెకు ఓ పాటను కంపోజ్ చేశాను. వశిష్ట గారిని రొమాంటిక్ యాంగిల్ చూపించిన క్రెడిట్ నాకే దక్కింది. సత్య రాజ్ గారితో పని చేయడం ఆనందంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన మోహన్ గారికి, విజయ్ గారికి థాంక్స్. ఆగస్ట్ 22న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

## దుల్కర్ సల్మాన్, రవి నేలకుదిటి, సుధాకర్ చెరుకూరి, SLV సినిమాస్ పాన్ ఇండియా ఫిల్మ్ #DQ41, #SLV10 పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం

వెర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్ అద్భుతమైన స్క్రిప్ట్ సెలెక్షన్స్ తో ఎప్పుడూ యూనిక్ కథలు, చాలెంజింగ్ రోల్స్ తో అలరిస్తున్నారు. తన 41వ చిత్రం #DQ41 కోసం దుల్కర్, నూతన దర్శకుడు రవి నేలకుదిటితో చేతులు కలిపారు. లవ్ స్టోరీ తో పాటు అద్భుతమైన



హ్యూమన్ డ్రామా గా రూపొందనున్న ఈ చిత్రాన్ని SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తారు. ఇది నిర్మాణ సంస్థ 10వ వెంచర్. #SLV10 మైల్ స్టోన్ గా నిలుస్తుంది.

ఈ రోజు హైదరాబాద్లో ప్రాజెక్ట్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ముహూర్తపు షాట్‌కు నేచురల్ స్టార్ నాని క్లాప్ కొట్టారు. దర్శకుడు బుచ్చి బాబు సానా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, గుణ్ణం సందీప్, నాని, రమ్య గుణ్ణం స్క్రిప్ట్‌ను టీంకు అందజేశారు. ఫస్ట్ షాట్‌ను రవి నెలకుడిటి స్వయంగా దర్శకత్వం వహించారు. దసరా, ది ప్యారడైజ్ చిత్రాల దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఈరోజు ప్రారంభం అవుతుంది. మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దుల్కర్ సల్మాన్ లాంటి హీరోని ఒప్పించడం మామూలు విషయం కాదు. దర్శకుడు రవి నెలకుడిటి ఒక అద్భుతమైన కథ, కాన్సెప్ట్ తో దుల్కర్ ని ఇంప్రెస్ చేశారు. హై ప్రొడక్షన్ అండ్ టెక్నికల్ వాల్యూస్ తో ఈ సినిమాని రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి అనయ్ ఓం గోస్వామి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు, జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు.

## మాస్ మహారాజా రవితేజ 'మాస్ జాతర' చిత్రం నుంచి రెండవ గీతం 'ఓలే ఓలే' విడుదల

### భీమ్స్ సిసిరోలియో శైలిలో ఉత్సాహ భరిత గీతంగా 'ఓలే ఓలే'

### తమ ఎనర్జీతో పాటను మరో స్థాయికి తీసుకెళ్ళిన రవితేజ-శ్రీలీల జోడి

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. 'మాస్ జాతర' కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను మెప్పించి.. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. మొదటి గీతంగా విడుదలైన 'తు మేరా లవర్' అందరినీ ఉర్రూతలూగించింది. ఇప్పుడు రెండవ గీతంగా 'ఓలే ఓలే'ను విడుదల చేసింది చిత్ర బృందం. అందరూ కాలు కదిపేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతముంది.

ధమాకా జోడి రవితేజ-శ్రీలీల తెరపై కనిపిస్తే ఆ సందడే వేరు. 'ఓలే ఓలే' పాటతో ఈ జోడి మరోసారి ఆకట్టుకుంది. ఇద్దరూ పోటాపోటీగా నర్తించి పాటను మరో స్థాయికి తీసుకెళ్ళారు. రవితేజ తన వింటేజ్ స్టెప్పులతో అలరించారు. శ్రీలీల తన అసాధారణ నృత్య ప్రతిభతో మరోసారి కట్టిపడేశారు. ఇద్దరూ కలిసి ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా తెరపై మెరుపులు మెరిపిస్తున్నారు.

సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో తనదైన శైలిలో స్వరపరిచిన 'ఓలే ఓలే' మాస్ రాజా అభిమానులకు, మాస్ ప్రేక్షకులకు విందు భోజనంలా ఉంది. థియేటర్లలో ప్రేక్షకుల చేత.. ఈలలు, చప్పట్లతో స్టెప్పులు వేయించేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతం సాగింది. ఇక ప్రతిభావంతులైన రోహిణి సోరట్ తన గాత్రంతో పాటకు మరింత జోష్ తీసుకొచ్చారు.

భాస్కర్ యాదవ్ దాసరి అందించిన సాహిత్యం ఉల్లాసంగా, ఆకర్షణీయంగా ఉంది.
పాట యొక్క మూడ్‌కి సరిగ్గా సరిపోయే మాస్ ఫ్లేవర్‌తో ఆయన సాహిత్యం నిండి ఉంది. సంగీతం, సాహిత్యం, గాత్రం అన్నీ చక్కగా కుదిరి.. 'ఓలే ఓలే'ను అదిరిపోయే మాస్ గీతంగా మలిచాయి. దర్శకుడు భాను బోగవరపు.. రవితేజ అభిమానులతో పాటు, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా 'మాస్ జాతర'ను మలుస్తున్నారు. పాటల విషయంలోనూ ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మాస్ రాజా వింటేజ్ వైబ్స్, కమర్షియల్ హంగులతో ఈ చిత్రంతో థియేటర్లలో మాస్ పండుగను తీసుకురాబోతున్నారు. వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్యతో కలిసి 'మాస్ జాతర' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది.'మాస్ జాతర' సినిమాపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఫుల్ మీల్స్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం ఆగస్టు 27న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## ZEE5లో ఇండిపెండెన్స్ డే సందర్భంగా పవర్ ఫుల్ లీగల్ డ్రామా 'J.S.K - జానకి V v/s స్టేట్ ఆఫ్ కేరళ' ఆగస్టు 15 నుంచి స్ట్రీమింగ్

భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ OTT ప్లాట్‌ఫారమ్ అయిన ZEE5 2025లో మరో సూపర్‌హిట్ ప్రీమియర్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. సంక్రాంతికి వస్తున్నం, రాబిన్‌హుడ్, భైరవం వంటి వరుస తెలుగు సూపర్‌హిట్‌లను అందించిన తర్వాత ZEE5 తెలుగు ఇప్పుడు మరో అద్భుతమైన సినిమాను అందించబోతోంది. విమర్శకుల ప్రశంసలు పొందిన మాలీవుడ్ లీగల్ డ్రామా



'J.S.K – జానకి V v/s స్టేట్ ఆఫ్ కేరళ' తెలుగు ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధంగా ఉన్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళ, కన్నడ, హిందీ భాషలలో స్ట్రీమింగ్ కానుంది.

సురేష్ గోపి, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన J.S.K మూవీకి ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించగా.. కాస్మోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై J. ఫణీంద్ర కుమార్ నిర్మించారు. ప్రఖ్యాత న్యాయవాది డేవిడ్ అబెల్ డోనోవన్ (సురేష్ గోపి) సహాయంతో లైంగిక వేధింపుల నుండి బయటపడిన జానకి విద్యాధరన్ (అనుపమ పరమేశ్వరన్) చుట్టూ ఈ కథ తిరుగుతుంది. న్యాయం కోసం పోరాడుతున్న ఓ యువతి, న్యాయవాది చివరకు గెలిచారా? లేదా? అసలు జానకి జీవితంలో ఏం జరిగింది? న్యాయం కోసం చేయాల్సి వచ్చిన పోరాటం ఏంటి? అనే ప్రశ్నల్ని లేవనెత్తేలా ట్రైలర్‌ను కట్ చేశారు.

ఈ చిత్రంలో గిరీష్ నారాయణన్ స్వరపరిచిన పాటలు, గిబ్రాన్ అద్భుతమైన నేపథ్య సంగీతం స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. ఈ చిత్రానికి రెనదివే సినిమాటోగ్రఫీ అందించారు. ఈ ఆగస్టు 15న 'J.S.K – జానకి V vs. స్టేట్ ఆఫ్ కేరళ' ప్రత్యేక డిజిటల్ ప్రీమియర్‌ను ZEE5లో మాత్రమే చూడండి. ఈ స్వాతంత్ర్య దినోత్సవం, ఈ వీకెండ్‌ను ఉత్కంఠభరితమైన కోర్టు డ్రామాతో ఎంజాయ్ చేయండి.

### ZEE5 గురించి...

జీ5 భారతదేశపు యంగస్ట్ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్. మల్టీలింగ్వల్ స్టోరీటెల్లర్‌గా ప్రసిద్ధి పొందింది. మిలియన్ల కొద్దీ అభిమానులను సంపాదించుకుంది. గ్లోబల్ కంటెంట్ పవర్ హౌస్ జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (జీఎల్) నుంచి శాఖగా మొదలైంది జీ5. అత్యద్భుతమైన వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫార్మ్ గా పేరు తెచ్చుకుంది. 3,500 సినిమాల లైబ్రరీ ఉన్న ప్లాట్‌ఫార్మ్ ఇది. 1,750 టీవీ షోలు, 700 ఒరిజినల్స్, 5 లక్షలకు పైగా ఆన్ డిమాండ్ కంటెంట్ ఈ సంస్థ సొంతం. 12 భాషల్లో (హిందీ, ఇంగ్లిష్, బెంగాలీ, మలయాళం, తెలుగు, తమిళ్, మరాఠీ, ఒరియా, భోజ్‌పురి, గుజరాతీ, పంజాబీ)లో అందుబాటులో ఉంది. బెస్ట్ ఒరిజినల్స్, ఇంటర్నేషనల్ మూవీస్, టీవీ షోస్, మ్యూజిక్, కిడ్స్ షోస్, ఎడ్‌టెక్, సినీ ప్లేస్, న్యూస్, లైవ్ టీవీ, హెల్త్, లైఫ్‌స్టైల్ విభాగాల్లో ప్రేక్షకులను రంజింపజేస్తోంది. ఇంత గొప్ప డీప్ టెక్ స్టాక్ నుంచి ఎదిగిన ప్లాట్‌పార్మ్ కావడంతో జీ5 12 భాషల్లో అత్యద్భుతమైన కంటెంట్‌ని ప్రేక్షకులకు అందించగలుగుతోంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756